మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 14.04.2026 | సంపుటి : 01 | సంచిక : 98 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 14.04.2026 | Volume : 01 | Issue : 98 | Pages : 12 | Cost : 2/- |





## మహిళా రిజర్వేషన్లతో
# పునర్విభజన లింక్

● ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది ● పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ ● జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు ● ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు? ● పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి ● 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి ● జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి ● దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు ● 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు ● మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్,ఏప్రిల్ 13 : మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ మిగతా2లో...

## బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే
# పరిమితం

● ఖానాపూర్ సభలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



నిర్మల్,ఏప్రిల్ 13 :పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని మిగతా2లో...

## రాష్ట్రపతిని కలిసిన
# లోకేశ్ బృందం



న్యూఢిల్లీ,ఏప్రిల్ 13 : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఎపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో మిగతా2లో...

## పశ్చిమాసియాలో
# మళ్లీ యుద్ధమేఘాలు

● ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు ● ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన



వాషింగ్టన్,ఏప్రిల్ 13 : అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య మిగతా2లో...


2లో

# కూల్చివేతలు ఆపండి

## - హైడ్రాకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,ఏప్రిల్ 13 :
అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాల కూల్చివేతలకు అమలు చేసే విధివిధానాలు ఏమిటో చెప్పే వరకు కూల్చివేత చర్యలు ఆపాలని హైడ్రాను హైకోర్టు ఆదేశించింది. సోమవారం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

## - లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు



హైదరాబాద్,ఏప్రిల్ 13 : అంగన్వాడీలకు సంబంధించిన మొబైల్ ఫోన్ల కొనుగోళ్ల విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీసేలా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి 48 గంటల్లో తనకు క్షమాపణ చెప్పాలనీ, లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీతక్క సోమవారం లీగల్ నోటీసులు పంపారు. మంత్రి తరపున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్ట్ ద్వారా కేసీఆర్‌కు నోటీసు పంపారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) నిర్వహించిందని నోటీసులో సీతక్క పేర్కొన్నారు. టెండర్ ఎవాల్యుయేషన్ మిగతా2లో...

## ఐటి ఉద్యోగుల భద్రతపై
# ప్రత్యేక దృష్టి

- ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు
- ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్



హైదరాబాద్,ఏప్రిల్ 13 :
నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ మిగతా2లో...

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే...

● మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి
● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, 13 : ప్రపంచ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్, మిగతా2లో...


2లో

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80లక్షల మందికి పాస్‌బుక్‌ల జారీ: మంత్రి పొంగులేటి

## సంగారెడ్డి జిల్లాలో అరుదైన ఖనిజాలు.. పర్వతపూర్ బ్లాక్‌లో టైటానియం, లేటరైట్ నిక్షేపాలు

వివరాలు లోపలి పేజీలో..

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురు చూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్–ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించక పోవడం వల్లనే లోక్ సభలో మహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు.దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి.

దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే...

(మొదటి పేజీ తరువాయి)

స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్సల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌లో రేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల పక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రాప్ నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

**హైదరాబాద్,ఏప్రిల్ 13 :** ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

# ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్‌ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. అయినప్పటికీ తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44.42 కోట్లేనని గుర్తుచేశారు. అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది పూర్తిగా ఆధారాలు లేని ఆరోపణ అని కొట్టిపారేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో మొబైల్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని వివరించారు. ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకు టీజీటీఎస్ ద్వారా వాటిని కొనుగోలు చేశామని వివరించారు. బీఆర్ఎస్ తన అధికారిక సోషల్ మీడియా వేదికగా తనపై చేస్తున్న దుష్ప్రచారానికి పార్టీ అధినేతగా కేసీఆరే బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో ఆయా సోషల్ మీడియాల్లో పోస్టుల ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆరే స్వయంగా క్షమాపణ చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో కూడా తనపై ఇలాగే తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేటీఆర్ ప్రశ్నలకు తాను గట్టిగా సమాధానం చెప్పిన తర్వాతనే తనపై ఇలాంటి దాడి మొదలైందని సీతక్క గుర్తుచేశారు.

# కూల్చివేతలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)


ఏ చట్ట ప్రకారం కూల్చివేస్తున్నారో, కూల్చివేతలకు అమలు చేసే విధివిధానాలు ఏమిటో, అనుసరించే మార్గదర్శకాలు ఏమిటో తెలియజేసే వరకు కూల్చివేతలు ఆపాలని కోరింది. ప్రజావసరాలైన చెరువులు, కుంటలు, ఇతర నీటివనరులు, నాలాలు, పార్కులు, రోడ్లు వంటివి ఆక్రమణలకు గురైతే వాటి విషయంలో ముందుకు వెళ్లవచ్చని స్పష్టం చేసింది. నోటీసు ఇవ్వకుండా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎంఎ షరీఫ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై జస్టిస్ బి విజయసేన్‌రెడ్డి సోమవారం విచారించి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. పది దశాబ్దాలనాటి ఆస్తిలో నిర్మాణమైన నీటి ట్యాంక్, కాంపౌండ్ వాల్ వంటివి హైడ్రా స్టాఫ్ తెల్లవారు జామున కూల్చేశారని లాయర్ చెప్పారు. సర్వే నెంబర్ 165 నుంచి 175, 212, 213లోని 36.37 ఎకరాల విషయంలో హైకోర్టు ఆర్డర్‌ను అడ్డంపెట్టుకుని మిగిలిన వెయ్యి ఎకరాలను కబ్జా చేసిన వాళ్లు కూడా అక్రమ నిర్మాణాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదులు చెప్పారు.దీనిపై హైకోర్టు పిటిషనర్లు సమర్పించిన వీడియోను పరిశీలించి హైడ్రా తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జీహెచ్‌ఎంసీ, మున్సిపాలిటీల చట్టం లేదంటే ఏ ఇతర చట్టాల కింద హైడ్రా విధులకు సంబంధించి ప్రామాణిక కార్యాచరణ విధానాలు లేదా మార్గదర్శకాలను కోర్టుకు నివేదించే వరకు కూల్చివేతలు చేయరాదని హైడ్రాను ఆదేశించింది. అంతర్గత రహదారులు, ప్రహరీ గోడల తొలగింపు వంటివి బలవంతపు చర్యలు చేపట్టరాదని కూడా ఆదేశించింది. సుప్రీం కోర్టుతో సహా ఇదే హైకోర్టు ఇచ్చిన పలు తీర్పుల్లో అక్రమ నిర్మాణాల తొలగింపుపై మార్గదర్శకాలను అమలు చేయాలన్న ఉత్తర్వులను అమలు చేయలేదని తప్పుపట్టింది. జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 374బి కింద హైడ్రాకు అధికారం దఖలైందనీ, అయితే హైడ్రా చేపట్టే చర్యలకు సరైన ప్రామాణిక విధానం ఏమిటో వందకుపైగా ఉన్న కేసుల్లో హైడ్రా హైకోర్టుకు చెప్పలేదని తేల్చింది. అందుకే ఆ విధానాలు చెప్పే వరకు కూల్చివేతలకు పాల్పడరాదని ఆదేశించింది. ఐలాపూర్ భూములకు సంబంధించి యథాతథస్థితి కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది. **హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం** సూరారం గ్రామం సిద్ధివినాయక నగర్‌లోని సర్వే నెంబర్ 105 పరిధిలో ఉన్న భూమి వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు నోటీసులు జారీ చేయకుండా పిటిషనర్ల భూమిలోకి ప్రవేశించి పబ్లిక్ నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయడం వంటి చర్యలు తీసుకోవడాన్ని ఆక్షేపించింది. ఈ విషయాలను సీరియస్‌గా పరిగణిస్తున్నట్టు ప్రకటించింది. హైడ్రా అధికారులు ఈనెల ఆరున ముందుగా నోటీసు ఇవ్వకపోగా కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా స్థలాల వద్దకు వచ్చి ఫెన్సింగ్, బోర్డులను ఏర్పాటు చేశారనీ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి చట్టపరమైన ప్రక్రియలను ఉల్లంఘించారని పిటిషనర్ న్యాయవాది హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై హైడ్రా న్యాయవాది స్పందిస్తూ ఈ లేఅవుట్ 1978లో ఏర్పాటైందనీ, మొత్తం 102 ప్లాట్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. రెండు స్థలాలు పార్కు, ప్రజావసరాలకు చెందినవి ఉన్నాయని అన్నారు. పిటిషనర్లు రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆ భూమి పార్కు కోసం నిర్దేశించినది కాబట్టి దరఖాస్తును పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. రక్షణ చర్యగా ఫెన్సింగ్ చేసినట్టు వివరణ ఇచ్చారు.

# ఆదివాసి గిరిజనుల కల్ప వృక్షం ఇప్ప చెట్టు...

- నాటు సారా నుంచి.. సూపర్ ఫుడ్ వరకు... ఇప్పపువ్వు ప్రత్యేకత
- గిరిజన విద్యార్థినులకు శక్తి ఆహారం
- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్..
- ఐటీడీఏ భద్రాచలంలో ఇప్పపువ్వుతో రుచికరమైన లడ్డూల తయారి యూనిట్ ఏర్పాటు









**భద్రాద్రి జిల్లా బ్యూరో/ మన ప్రజావాణి (ఏప్రిల్ 13):** అడవులనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసి గిరిజనులకు ఈ ఎండాకాలంలో ఉపాధి కల్పిస్తోంది ఇప్పపువ్వు. దట్టమైన అడవుల్లో మండుటెండలను కూడా లెక్క చేయకుండా చెట్టు చెట్టుకు తిరిగి సేకరించిన ఇప్పపువ్వును అమ్మి జీవనం సాగిస్తారు. ఆకలేస్తే ఇది ఆహారంగా ఉపయోగపడుతుంది. అడవి నుండి తమ ఆహారపు అవసరాలు తీర్చుకోగలిగిన కాలంలో కామధేనువులా, కల్పతరువులా నిలిచిన వృక్షం ఇప్పచెట్టు. ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు, పూజా పురస్కారాల్లో, పండుగలు పబ్బాల్లో ఇప్ప చెట్టుకు ఎంతో ప్రాధాన్యమిస్తారు. అయితే ఇప్పచెట్టు, ఇప్పపువ్వుతో ఆదివాసీలకు ఉన్న ఉపయోగాలు, ప్రయోజనాలు ఇన్నని చెప్పలేము. అయితే అసెంబ్లీలో ఇప్పపువ్వు, దాని ప్రొడక్ట్స్ గురించి ఎమ్మెల్యే అనిరుధ్ చెప్పిన మాటలు. ఇది సారా మాత్రమే కాదు. అంతకు మించి అన్న చర్చ ట్రెండింగ్ లోకి వచ్చింది. ఇప్ప పువ్వు ప్రొడక్ట్స్ పై అంతటా ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు అడవిలో రాలిపోయి, కేవలం సారా తయారీకే పరిమితమైన ఇప్ప పువ్వు. ఇవాళ ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. అడవి తల్లి అందించిన అక్షయ పాత్ర. గిరిజనుల పాలిట కల్పవృక్షమిది.

నాటు సారా నుంచి సూపర్ ఫుడ్ వరకు.. ఇప్పపువ్వు...

ఆదివాసీల ఆచార, ఆహార, ఆర్థిక వ్యవస్థతో పెనవేసుకున్న జీవనాధారం ఇప్పపువ్వు. అందుకే ఇప్ప చెట్టును కల్పవృక్షంగా ఆరాధిస్తారు ఆదివాసీలు. ఎండాకాలం మొదలైందంటే చాలు కోయ గూడాలలో ఇప్పపువ్వు సేకరణ పండగ మొదలవుతుంది. ఆదివాసీలకు, మార్చి ఏప్రిల్ నెలలో జీవనాధారంగా మారింది ఇప్పు సేకరణ. గిరిజనులు వాడుకోవడం కోసమే కాకుండా, ఆర్థికంగా బలపడేందుకు ఇప్పపువ్వు సేకరణ పనికొస్తుంది. ఒకప్పుడు కేవలం నాటు సారాకే పరిమితమైన ఇప్ప పువ్వు, ఇప్పుడు సూపర్ ఫుడ్ గా రికార్డులు సృష్టిస్తోంది. ప్యూర్, నేచురల్, ఘాటైన అనుభూతిని ఇచ్చే ఈ పానీయం, ఒకప్పుడు గిరిజన వేడుకలకు పరిమితం. కానీ ఇప్పుడు ఆర్గానిక్ డ్రింక్స్‌ను ఇష్టపడే వారికి ఇదో ఆల్టర్నేట్ గా మారింది. కొన్ని ప్రాంతాల్లో మహువా చెట్టుగా పిలుచుకునే ఇప్ప పూల సేకరణ కోసం ఇంటిల్లిపాది తెల్లవారుజామునే అడవి బాట పడుతుంటారు.

ఇప్ప పువ్వు గ్లోబల్ ట్రెండ్..!

ఇప్ప పువ్వును మరగబెట్టి చేసే మహువా టీ కూడా ట్రెండింగ్ అవుతోంది. చక్కెర అవసరం లేని సహజ సిద్ధమైన స్వీట్ నెస్ దీని స్పెషల్. అలాగే ఇప్ప పువ్వు సిరప్‌ను పాన్ కేక్స్, ఐస్ క్రీమ్స్ మీద టాపింగ్‌గా వాడుతున్నారు. అడవి పువ్వుకు లభించిన గ్లోబల్ టచ్ ఇది. ఇప్ప పువ్వు పొడితో చేసే గారెలు, రొట్టెలు గిరిజనుల ఇష్టమైన భోజనం. ఇప్పుడు బిస్కెట్లు, కుకీస్ గా మారుతున్నాయ్. గ్లూటెన్ లేని ఫుడ్ కావాలనుకునే వారికి ఇప్ప పిండి ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయం. చెప్పాలంటే ఇప్ప పువ్వు ఓ పోషకాల గని.

గ్లూటెన్ ఫ్రీ డైట్‌లో కొత్త స్టార్

గ్లూటెన్ అనేది గోధుమలు, బార్లీ, ఓట్స్ వంటి ధాన్యాలలో సహజంగా ఉండే ఒక రకమైన ప్రోటీన్. ఇది పిండికి జిగురును ఇస్తుంది. అయితే కొందరికి గ్లూటెన్ తింటే చిన్న ప్రేగులు దెబ్బతింటాయి. కొందరికి గ్లూటెన్ తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు, జీర్ణక్రియ బాగుండాలనుకునే వారు కూడా ఇప్పుడు గ్లూటెన్ లేని ఆహారాన్ని ఎంచుకుంటున్నారు. సాధారణంగా గ్లూటెన్ లేని ఆహారం కోసం జొన్నలు, సజ్జలు లేదా రాగులు వాడుతుంటారు. ఈ లిస్టులో ఇప్పుడు ఇప్ప పిండి కూడా వచ్చి చేరింది. పైగా గోధుమ పిండిలో కేవలం పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటే, ఇప్ప పిండిలో కాల్షియం, ఐరన్, విటమిన్-సి పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల బలానికి, రక్తహీనత తగ్గడానికి ఉపయోగపడుతుంది. అలాగే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచదు. అందుకే డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఇది మంచి ఆప్షన్. ఆదివాసులు సేకరించిన ఇప్ప పూలలో అత్యధిక శాతం సారా తయారీకి ఉపయోగిస్తారు. ఇప్పపూలను ఆరబెట్టి, ప్రత్యేక ప్రాసెసింగ్ ద్వారా మద్యం తయారీ చేస్తారు. ఇప్ప ఉత్పత్తులను సంవత్సరం పొడవునా ఆహార పదార్థంగా వినియోగిస్తారు. లడ్డూలు, రొట్టెలు, నూనెలుగా అటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, బ్యాడ్ కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయం, ఇప్పనూనెతో చర్మం, జుట్టు సంరక్షణ ఒక్కటేమిటి అన్నీ స్పెషల్సే అంటున్నారు. ఇప్ప సారా నుంచి పోషకాలు అందించే ఇప్ప లడ్డూల తయారీ దాకా కాలం చాలా మారింది. ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే గిరిజనులు, ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళ రక్తహీనతను తగ్గించేందుకు ఇప్పపువ్వుతో లడ్డులను తయారు చేస్తున్నారు.

గిరిజన విద్యార్థినులకు శక్తి ఆహారం

ఉమ్మడి ఏజన్సీ జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను స్వీకరిస్తారు. ఇప్పపువ్వుతో వినూత్న వంటలు సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారని, రకరకాల వంటలు చేస్తున్నారని వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని..వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం కమ్మదనం కనిపిస్తుందని ప్రధాని మోడీ ప్రశంసించారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్..

తెలంగాణలోని ఆదివాసీలు, ఎస్టీ సోదరులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్ప పువ్వు సారా తయారీకి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని, వన ప్రేమి డాక్టర్ పుల్సమ్ సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని ఇప్పటికే నడిపిస్తున్నారు. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రకరకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు. ఇప్పపువ్వు ప్రొడక్ట్స్ అంటే సారా మాత్రమే కాదు. దీన్ని పక్కన పెడితే ఇప్ప లడ్డూల వంటివి, ఇప్ప పిండి ఇలాంటివి శరీరానికి ఎంతో మేలని, వీటితో కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ల నొప్పులు తగ్గడం, రక్తహీనతకు చెక్ పెట్టడం వంటివి ఇక్రిశాట్ పరిశోధనలో వెల్లడైందని పుల్సమ్ సాంబయ్య అన్నారు. ఇప్ప పువ్వు అనగానే నెగెటివ్ ఇంపాక్ట్ వైపు చూడొద్దని,సారాను ఎవరూ ప్రోత్సహించరు. ప్రోత్సహించొద్దు కూడా. అయితే అదే సమయంలో ఇప్ప ప్రొడక్టులతో కలిగే లాభాలనూ గుర్తించాలని, రాబోయే రోజుల్లో ఇప్ప ఉత్పత్తులను పెంపొందించాలని అన్నారు.

# జిల్లాకు 'శ్రీపాద పెద్దపల్లి'గా నామకరణం చేయాలి

- దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా డిమాండ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:**మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని, ఆయన స్మృతికి గుర్తుగా పెద్దపల్లి జిల్లాకు 'శ్రీపాద పెద్దపల్లి'గా నామకరణం చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన 27వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీపాదరావు చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, కౌన్సిలర్ మొలుగూరి కమల్, గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, జిల్లా నాయకులు కోల అనిల్, తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, అరగొండ రాజ్ కుమార్, గడ్డం సాయి, మాజీ సర్పంచ్ చందా శంకర్, వెంకటేష్, విజయ్, దళిత నాయకులు సిరిసిల్ల శంకర్, ధర్గుల సతీష్, కనుకుంట్ల సదానందం, రామస్వామి, బాలసాని ప్రవీణ్ గౌడ్, ఆరే తిరుపతి, నితీష్, పూసల మధు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బపల్లి చిల్లపల్లి గ్రామాలలో శ్రీపాదరావు 27వ వర్ధంతి





**దుబ్బ పల్లి. మన ప్రజావాణి.** మంథని మండలంలోని దుబ్బ పల్లి చిల్లపల్లి గ్రామ సర్పంచులు శ్రీపాదరావు 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు దుబ్బ పల్లి ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వర్ధంతి సందర్భంగా వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దుప్పపల్లి సర్పంచ్ మాట్లాడుతూ మంతని కి వారు చేసిన సేవలను కొనియాడారు చిల్లపల్లి సర్పంచ్ మాట్లాడుతూ శ్రీపాద రావు గారు మంథని నియోజకవర్గంలో ఎంతోమందికి న్యాయం చేశాడని అతను మన మధ్య లేకున్నా అతని సేవలు మనలోనే ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి మహేష్ ఉపాధ్యక్షుడు జంగిల్ రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుదులు రవి రామస్వామి చిల్లపల్లి సర్పంచ్ గోపి సంతోష్ కంచు రాణి కొమ్ములక్ష్మి రజిత నరేష్ మల్లేష్ సునీత ఆరి సతీష్ సీనియర్ నాయకులు తుంగల సత్తయ్య మోహన్ రమేష్ ప్రవీణ్ సృజన్లు పాల్గొన్నారు

# ఏఐ, ఎంఎల్ కోర్సులో కేజీబీవీ విద్యార్థిని అక్షిత ఘనవిజయం...!

- అక్షిత రాష్ట్ర స్థాయిలో ప్రతిభ.
- అక్షితను అభినందించిన జిల్లా విద్యాధికారి,జిల్లా కోఆర్డినేటర్,స్పెషల్ ఆఫీసర్.




**వేములవాడ, //ప్రజావాణి// ఏప్రిల్,13** R/C ఇంచార్జ్ తాటిపల్లి నరసింహ స్వామి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ కేజీబీవీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ఫస్ట్ ఇయర్‌లో 100 ఉతిర్ణత తో పాటు అక్షిత 486/500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది.ఈ విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఆరు కాలేజీలలో కొత్తగా ప్రారంభమైన ఏఐ, ఎంఎల్ ఈ ఘనత సాధించడం విశేషమని అర్బన్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సప్న తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ పద్మజ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్షితను అభినందించారు.

# రోడ్డు భద్రతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన

- ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 13):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని అన్నారు. ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా, సమీప ఆసుపత్రులకు కనెక్టివిటీ ఎలా ఉందనే అంశాలను కూడా ఈ గ్రామసభల ద్వారా సమీక్షిస్తున్నామని వివరించారు.

పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు. కొన్ని జిల్లాలో అమలు చేస్తున్న "నో హెల్మెట్--నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.అన్ని శాఖలు సమన్వయంతో ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తాసిల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా భూక్యా గోపాల్ నాయక్ నియామకం



**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (ప్రజావాణి)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా గోపాల్ నాయక్ జిల్లా రాజకీయాల్లో కీలక పదవిని దక్కించుకున్నారు. గత కొంతకాలంగా మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనను,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఈ నియామకం జరిగింది. మండల అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి గోపాల్ నాయక్ చేసిన కృషిని, ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం ఆయన పోషించిన క్రియాశీలక పాత్రను పరిగణనలోకి తీసుకుని ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.తన నియామకంపై భూక్యా గోపాల్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు సహకరించిన నియోజకవర్గ, మండల నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు మరియు ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత ను సన్మానించిన వీర్లపాలెం

- అంబేద్కర్ యువజన సంఘం వీర్లపాలెం



**మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజావాణి ఏప్రిల్ 13** వీర్లపాలెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాపోలు పుష్పలత మరియు ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత స్కూల్ అసిస్టెంట్ పుల్ల సారయ్య అంబేద్కర్ యువజన సంఘం వీర్లపాలెం గ్రామ కమిటీ..ఆధ్వర్యంలో సన్మానం ..చేయడం జరిగింది.. గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి ఎంతోమందిని పిల్లలకు చదువులు చెప్పి... అందరిని ఉన్నత విద్యవాంతులుగా మర్చి...నియోజకవర్గం స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా.... అవార్డు తీసుకోవడం చాలా గర్వ గర్వకారణం మీరు ఇంకా ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని అంబేద్కర్ యూత్ వీర్లపాలెం సభ్యులు అన్నారు ఈ కార్యక్రమం లో విర్లపాలె.యూత్ సభ్యులు పాల్గొన్నారు

మంగళవారం, ఏప్రిల్ 14, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ


# తండ్రి లేని లోటు తల్లి కష్టం

● ఇంటర్ ద్వితీయ ఫలితల్లో సత్తా చాటిన సిరి



**మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజావాణి ఏప్రిల్ 13:** నాగోజు సిరి D/O (లేట్ ) రామ లింగా చారీ నిడమానూరు మండలం హెడ్ క్వార్టర్స్ village..SSC లో 10/ 10 GPA ( మహాత్మా జ్యోతి రావ్ పూలే గురుకుల లో చదవడం జరిగింది.ఇంటర్ ఖూచీ జూనియర్ కాలేజీ మిర్యాలగూడ చదువుతున్నారు. మొదటి సంవత్సరము లో బైపీసీ లో 440 కి గాను 434 రావడం జరిగింది. ఈరోజు వెలువడిన రెండవ సంవత్సరము ఫలితాలలో 1000 కి గానూ 985 మార్కు రావడం జరిగింది. తన చిన్నతనంలో లో నే తండ్రిని కోల్పోయి ఎన్నో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కుంటూ తన తల్లి ఎంపీడీఓ ఆఫీస్ త్రిపురారం యందు ఔట్ సోర్సింగ్ లో ఉపాధి హామీ ఆఫీస్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబ లో ఉంటూ ఎన్నో సమస్యలు ఎదుర్కుంటూ తన బిడ్డని చదివించడం జరిగింది. తన కూతురు విజయం పట్ల తను హర్ష్యం వ్యక్తం చేసారు

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

● గాగిల్లాపూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




**బెజ్జంకి,ఏప్రిల్ 13 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జానకి రాజు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 18 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, కల్లేపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ పులి శ్రీనివాస్, ఏఎన్ఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానమే... ప్రాణదానం

● మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
● "అమ్మ జన్మనిస్తుంది.. మీరు చేసే రక్తదానం పునర్జన్మనిస్తుంది..."




**భద్రాచలం మన ప్రజావాణి (ఏప్రిల్ 13):** భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో గవర్నర్ అవార్డు గ్రహీత, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొప్పుల మురళి జన్మదినం సందర్భంగా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు మంగళవారం రోజున 14 ఏప్రిల్ 2026న ఉదయం సమయంలో ఈ భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాము. ముఖ్య ఉద్దేశ్యం: మన చుట్టూ ఉన్న గర్భిణీ స్త్రీలకు, అలాగే తలసేమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధులతో పోరాడుతున్న చిన్నారులకు, బాధితులకు సరైన సమయంలో రక్తం అందక ప్రాణాపాయ స్థితిని ఎదుర్కొంటున్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు మీ వంతు సహకారం అందించండని మీరు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:మీరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకుంటే వెంటనే ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి మీ పేరు నమోదు చేసుకోగలరని: 84999 91649, 96034 64031, 70758 22801 "మానవ సేవే మాధవ సేవ" అని నమ్మి చేస్తున్న ఈ గొప్ప సంకల్పంలో మీరు భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాము.

# ఘనంగా 13వ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం.



**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 13):** ప్రాంతీయ కార్యాలయం భద్రాచలంలో సోమవారం రోజు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. యుటిఎఫ్ రిటైర్డ్ సీనియర్ నాయకుడు పి.లక్ష్మీనారాయణతో పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, ఉపాధ్యాయులందరూ సంఘటితంగా, అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డి, అప్పారి.వెంకటస్వామి మహనీయుల త్యాగాల ఫలితంగా యుటిఎఫ్ సంఘం దినదిన అభివృద్ధి చెందిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో నెలకొని ఉన్న విద్యారంగ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని అన్ని మేనేజ్మెంట్ల ఉపాధ్యాయ సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ గత 12 సంవత్సరాలుగా నికరంగా పోరాడుతుందని, యుఎస్పిసి, టీజీ జెఏసి తరపున ఉద్యమ భాగస్వామ్యాన్ని ఐక్య ఉద్యమాలను నిర్వహించిందని, రాబోయే కాలంలో పిఆర్సి, డిఏల సాధన, 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉపాధ్యాయుల బకాయిల సాధన, సిపిఎస్ రద్దు తదితర సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ చేసే పోరాటాలలో, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, భద్రాచలం 20వ వార్డు మెంబర్ ఐ.అనసూయ, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టీవీఎస్ ప్రసాదు, భద్రాచలం ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి ప్రసాద్ బాబు, ఎస్ఎన్ఎం కొత్రాజులగుట్ట ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాస్, దుమ్ముగూడెం మండల బాధ్యులు సిహెచ్ శ్రీనివాసరావు, పి.విజయబాబు, ఎం. మోహన్ కుమార్, బూర్గంపాడు మండల బాధ్యులు రామకృష్ణ, సిహెచ్ శ్రీనివాసరావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.ఏం కరుణకుమార్, భద్రాచల మండల కోశాధికారి ఎస్.ఆశాలత, రిటైర్డ్ యుటిఎఫ్ నాయకులు జి.వి సత్యనారాయణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొత్తగూడెం, పాల్వంచ గురుకులం మహిళ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

■ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ
■ తోకల జగన్నాధం లక్ష్మమ్మ సేవా సమితి అధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ
■ ముఖ్యఅతిథిగా యుగేంధర్ జిల్లా ఒలింపిక్, అథ్లెటిక్ అసోసియేషన్







**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్13):** తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ గురుకులం మహిళ డిగ్రీ కళాశాల కొత్తగూడెం, పాల్వంచలో తోకల జగన్నాధం -- లక్ష్మమ్మ సేవాసమితి అధ్వర్యంలో డిగ్రీ చదువుతున్న గిరిజన మహిళ విద్యార్థినులకు విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షలకు కోసం పుస్తకాలు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిలుగా వచ్చిన యుగేంధర్ జిల్లా ఒలింపిక్, అథ్లెటిక్ అసోసియేషన్, టి.రాందాస్ అదనపు డివిజనల్ ఇంజనీర్ కెటిపిఎస్, మురళి, నాల్గవ తెలంగాణ బెటాలియన్ ఆర్ఎస్ఐ డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న గిరిజన మహిళ విద్యార్థినులకు కాంపిటీషన్స్ ఎగ్జామ్స్ కు స్టడీ మెటీరియల్, టిజి ఎడ్‌సెట్, ఆర్.ఆర్.బి, ఎస్ఎస్సి కానిస్టేబుల్, ఐ సెట్, ఐబిపిఎస్, లా సెట్, లాంటి పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా ఒలింపిక్, అథ్లెటిక్ అసోసియేషన్ యుగేంధర్ మాట్లాడుతూ నేను కూడా డిగ్రి చదివేటప్పుడు క్రీడాలలో చాలా చురుగ్గా ఉండేవాడిని, అథ్లెటిక్ లో, లాంగ్ జంపింగ్ లో, రన్నింగ్ లో హుషారుగా, సరదాగా పాల్గొనేవాడిని కానీ పై స్థాయికి ఆడలేదు, అలాగే మేము చదివే సమయంలో విద్య, ఉద్యోగ, కాంపిటీషన్స్ ఎగ్జామ్స్ కు మంచి స్టడీ మెటీరియల్ ఉండేదికాదు, కానీ ఈ పోటీ ప్రపంచంలో అత్యంత మార్కులు సాధించి మొదటి స్థానంలో రాణించాలి అంటే, మంచి స్టడీ మెటీరియల్ ఎంతో అవసరం అని విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సింహ కుమార్ రీటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రాచలం, సామ్రాట్ సత్యమేవాజయతే కోచింగ్ అకాడమీ కొత్తగూడెం, రాంబాబు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ అసిస్టెంట్ ప్రొఫెసర్, రమేష్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.అనురాధ, కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో రహదారి భద్రతపై గ్రామసభ

● రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల పాదల తొలగింపు





**బెజ్జంకి, ఏప్రిల్ 13(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో గ్రామాభివృద్ధి, రహదారి భద్రత అంశాలపై ఒక ముఖ్యమైన గ్రామసభ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, బెజ్జంకి పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు, పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని రోడ్డు భద్రతపై విస్తృతంగా చర్చించారు. పోలీసులు రహదారుల ఇరువైపుల పెరిగిన పొదలు, చెట్ల కొమ్మలు వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయని, ముఖ్యంగా మలుపులు ఉన్న ప్రాంతాల్లో దృశ్యమానత తగ్గుతోందని వివరించారు. అన్ని వర్గాల సమ్మతితో రహదారి ఇరువైపుల ఉన్న పొదలను తొలగించాలని గ్రామసభలో నిర్ణయం తీసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో గ్రామ ప్రజల సహకారంతో పొదల తొలగింపు కార్యక్రమం చేపట్టబడింది. ఈ చర్యల వల్ల రహదారి దృశ్యమానత మెరుగుపడి వాహనదారులు, పాదచారులకు భద్రత పెరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థాయిలో పోలీస్--ప్రజల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమం రోడ్డు భద్రతకు ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్ఐ సౌజన్య, సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉపసర్పంచ్ దుమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్







**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) ఏప్రిల్ 13** నల్లగొండ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహణ -జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని అన్నారు వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండటం వాహనం సరిగా ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు పిల్లలకు కూడా హెల్మెట్ ధరించే అలవాటు చేయాలని కోరారు రోడ్డు ప్రమాదాల్లో ఒక కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా ప్రయాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు రోడ్డు భద్రత మీద రూపొందించిన వివిధ రకాల పోస్టర్లను ప్రచార రథాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు గాను గ్రామాలు మునిసిపాలిటీలలో ఇది వరకే రోడ్డు భద్రత కమిటీలు వేసుకోవడం జరిగిందని వీరి ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఉన్న 5 నేషనల్ హైవేలు 2 స్టేట్ హైవేలపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను గుర్తించి వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో జిబ్రా క్రాసింగ్‌లు స్పీడ్ బ్రేకర్లు వార్నింగ్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు పాఠశాల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చిన్నారులు ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ హెల్త్ విద్యాశాఖ (డీఈఓ) పోలీస్ ఆర్టీవో రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని వివరించారు జిల్లాలోనే కాకుండా చుట్టుపక్కల వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు ఈ రోడ్డు భద్రత వారోత్సవాల ద్వారా జిల్లాలో ప్రమాదాల సంఖ్య తగ్గి ప్రజల్లో భద్రతపై చైతన్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమానికి ఏ ఎస్ పి. రమేష్ రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి డి టి ఓ లావణ్య వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆర్టిఏ మెంబర్ ఆదిరెడ్డిమోటార్ ఇన్స్పెక్టర్లు కొండయ్య భాస్కర్ రెడ్డి చిరంజీవి గోపీనాథ్ ఉషశ్రీ సోనుప్రియ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు







**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 13:** రామగిరి మండలంలోని రామయ్య పల్లె స్టేజ్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ...శ్రీపాద రావు సేవలు చేసిన చిరస్మరణీయమని, రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఘనత శ్రీపాద రావు సొంతం చేసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బావు రాజమల్లు,మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్,మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్,కన్నూరి ఓదెలు,మాజీ జెడ్పిటిసి ఎల్ల రామ్మూర్తి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం,కెక్కర్ల స్వరూప, అరెల్లి విజయ,రేణుక,రజిత, దేవునూరి రాజేష్,అరెళ్ల మహేందర్ గౌడ్,కన్నూరి కర్ణాకర్,సతీష్ బిల్లా, మరియు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామయ్య పల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మండుటెండల్లో దాహం తీర్చే చలివేంద్రం ధ్వంసం

- గతంలో ప్రయాణికుల కోసం సొంత ఖర్చులతో బస్సు షెల్టర్.
- సేవ ఆగదు....మళ్లీ ఏర్పాటు చేస్తాం.
- ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 13:** రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య సేవాభావంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేవలం ఒక రోజే నిలిచింది.ప్రజల అవసరాన్ని గుర్తించి నిర్మించిన ఈ నీటి కేంద్రాన్ని గుర్తు తెలియని దుండగులు మరుసటి రోజే కూల్చివేయడం స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది. ప్రయాణికుల కోసం ఏర్పాటు... కానీ మరుసటి రోజే ధ్వంసం గోదావరిఖని నుండి మంథని వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణికులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన లావణ్య,స్వంత ఖర్చుతో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ చలివేంద్రం ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా ఉండగా, దుండగుల దాడితో ఒక్క రోజులోనే ధ్వంసమైంది. గతంలో చలి వేంద్రం ఏర్పాటు చేసే ప్రాంతంలో ప్రయాణికుల కోసం లావణ్య సొంత ఖర్చులతో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగింది. అదే ప్రాంతంలో ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది.సంఘటన స్థలానికి పోలీసులు... దర్యాప్తు ప్రారంభం సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిం







చారు.ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు, బాధ్యుల గుర్తింపునకు దర్యాప్తు చేపట్టారు.పగలు ప్రతీకారాలు ఉంటే మన మధ్యే చూసుకోవాలి... సేవపై కాదు,ఈ ఘటనపై స్పందించిన రామగిరి లావణ్య తీవ్రంగా ఖండిస్తూ,ఎవరితో అయినా వ్యక్తిగత విభేదాలు ఉంటే మనం మనం చూసుకోవాలి.కానీ దాహం తీర్చే చలివేంద్రం మీద ప్రతాపం చూపడం బాధాకరం. కాలమే దీనికి సమాధానం చెబుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.మళ్లీ ఏర్పాటు చేస్తాం సేవపై నిలకడదుండగుల చర్యలతో వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసిన లావణ్య,త్వరలోనే మళ్లీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం.ప్రజల సేవ ఎప్పటికీ ఆగదు అని ధృడంగా ప్రకటించారు.సేవకు ప్రతిస్పందనగా దాడి... ప్రజల్లో ఆగ్రహం సామాజిక సేవపై దాడిగా భావించిన స్థానికులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దోషులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.ప్రజల కోసం నిర్మించిన సేవా వేదిక ధ్వంసం... సమాజానికి ఎలాంటి సంకేతం?ప్రజల దాహం తీర్చే లక్ష్యంతో నిర్మించిన చలివేంద్రం కూల్చివేత ఘటన, సమాజంలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనంగా నిలుస్తోంది.అయితే లావణ్య చూపిన పట్టుదలతో సేవా కార్యక్రమాలు మరింత బలంగా కొనసాగుతాయని స్థానికులు విశ్వసిస్తున్నారు.

# భీమ్ ర్యాలీని జయప్రదం చేయాలి

- అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న భారీ ర్యాలీ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న నిర్వహించనున్న భీమ్ ర్యాలీని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భీమ్ ర్యాలీ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. సాయంత్రం పెద్దపల్లి జండా చౌరస్తా నుంచి మసీదు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు 'రాజ్యాంగ రక్షణ' నినాదంతో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గత ఏడు సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ స్థాయిలో భీమ్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులు లభించాయని, ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.రాజ్యాంగమే దేశానికి గుండెకాయలాంటిదని పేర్కొంటూ, కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలందరూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేల్పుల సురేందర్, బాలసాని లెనిన్, మోదంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, కందుల అశోక్, కొంకటి లింగమూర్తి, కల్లెపల్లి రవి, మారుతి ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటం.. రైతు నేత మేదరమెట్ల

**చిలుకూరుఏప్రిల్13(ప్రజావాణి):** దేశానికి వెన్నెముకైనా రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. చిలుకూరు మండలం కొండాపురంలో బుడిగం.రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మూడవ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమములో రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సైదా,దేవరమ్ వెంకటరెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, సిపిఎం మండల కార్యదర్శి రాములు ,కొండాపురం సర్పంచి కత్తి బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరము నూతన రైతు సంఘం మండల అధ్యక్షులుగా ఎగ్గడి లింగయ్య ,కార్యదర్శిగా బుడిగం రామారావు మరో 15 మందితో నూతన కమిటీ ఏర్పడింది. ఏప్రియల్ 19న నిమ్మి కల్ లో జరుగు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

- గుడిమల్కాపురంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**ఏప్రిల్ 13 ప్రజావాణి చింతలపాలెం:** చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురంగ్రామంలో రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పొల్నేడు నరసమ్మ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. సీట్ బెల్ట్ ధరించడం మద్యం సేవించి వాహనం నడప రాదని సూచించారు అలాగే



గ్రామంలో ప్రమాదాల నివారణకు అవసరమైతే జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని గ్రామ సభలో నిర్ణయించారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 18 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమీక్ష సమావేశం కూడానిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి, సోమా వెంకటేశ్వర్లు, వెంకయ్య, పొల్ల ఆదినారాయణ, రమణ, కొండారెడ్డి, బోధ లక్ష్మరెడ్డి, దేవిరెడ్డి సాంబిరెడ్డి, దేవిరెడ్డి వెంకటరెడ్డి, అంగజాల శ్రీను, ప్రేభు, వెంకటేశ్వర్లు గోపి ఆది ఆశ వర్కర్లు అంగన్ అంగన్వాడి టీచర్లు గుడిమల్కాపురం ప్రజలు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# గోమాతలకు గ్రాసం పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 13 :** శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి గోమాతలకు ఒక ట్రాక్టర్ గడ్డిని అందజేశారు గడ్డి దాత అప్పన్నపేట గ్రామ వాస్తవ్యులు ఎదుల్ల మోహన్ రెడ్డి ధర్మపత్ని శ్రీలత వారి కుటుంబ సభ్యులు ఒక ట్రాక్టర్ గడ్డిని సొంత ఖర్చులతో అందజేశారు ఈ కార్యక్రమంలో పెండెం వెంకయ్య దుర్గమ్మ బండ వెంకటరెడ్డి కారింగుల వీరస్వామి మేకపోతుల వెంకన్న గరిడేపల్లి గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణయ్య గారు పుట్ట బక్కయ్య మేకపోతుల పురుషోత్తం మరియు భక్తులు పాల్గొన్నారు ఇంకా ఎవరైనా భక్తులు గడ్డి అందజేయాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు 9966773352

# గ్యాస్ కష్టాల నుండి విముక్తి కలిగించండి కలెక్టర్ సారు...

- దొంగలు పడ్డ ఆర్నేనలలకు.. కుక్కలు మొర్గాయి అన్నట్టు గ్యాస్ ఏజెన్సీ తీరు...
- సౌకర్యం దూరం.. కష్టాలు దగ్గర..
- సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ పై ప్రజల ఆందోళన
- సమ్మక్క సారక్క గ్యాస్ కనెక్షన్లు వద్దు.. సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీ నమ్మకం
- పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ.
- రేగళ్ళ ప్రజల గ్యాస్ సమస్యలపై స్పందించిన సర్పంచ్ కలెక్టర్ కు వినతి

**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (ఏప్రిల్ 13):** ఉమ్మడి రేగళ్ల పంచాయతీ గ్యాస్ కనెక్షన్ల మార్పుపై ఉమ్మడి రేగళ్ళ గ్రామ ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని రేగళ్ల, పెద్ద తండా, బావోజీ తండా, హరియ తండా, దుద్యా తండా గ్రామాలకు చెందిన





ప్రజలు గత 20 సంవత్సరాలుగా సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీ కొత్తగూడెం ద్వారా ఇండియన్ గ్యాస్ సేవలను పొందుతున్నారు. పంచాయతీలో సుమారు 2000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే, ఈ సంవత్సరం 2026 జనవరి నెలలో ఈ కనెక్షన్లను ఆళ్లపల్లి మండలంలోని శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీకి మార్చడం జరిగింది. ఈ ఏజెన్సీ సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ సిలిండర్ తీసుకురావడానికి దూర ప్రయాణం చేయాల్సివస్తుంది. అలాగే గ్యాస్ రీఫిల్ కోసం కనీసం ఒక నెల రోజుల పాటు వేచి చూడాల్సివస్తుంది. గ్యాస్ వల్ల ప్రజలకు వంటింట్లో తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్య గ్రామ ప్రజలకు పెద్ద భారంగా మారింది.ఈ నేపథ్యంలో ఉమ్మడి రేగళ్ల గ్రామ ప్రజల వినతిమేరకు, వారి సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో సర్పంచ్ లావుడ్య పూర్ణ జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను ప్రస్తుతం ఉన్న శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ నుండి మళ్లీ సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీకి మార్చేందుకు సంబంధిత ఇండియన్ గ్యాస్ సేల్స్ మేనేజర్‌కు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

# చింతకుంట గ్రామస్తులతో రహదారి భద్రత అవగాహన

**మన సమగ్ర ప్రజావాణి అందోల్ చింతకుంట ఏప్రిల్ 13:** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ చింతకుంట గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ 99 రోజుల కార్యక్రమంలో రహదారి భద్రత గురించి గ్రామ సర్పంచ్ కోల నాగరాజ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో ఏ ఎస్సై అంజయ్య మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఏం జాగ్రత్తలు తీసుకోవాలి ఎంత వేగంతో వెళ్లాలి మన మీద ఆధారపడి మన కుటుంబ సభ్యులు ఉన్నారు అని మర్చిపోవద్దు అనే విషయాలు గ్రామస్తులకు రహదారి అవగాహనలో పలు సూచనలు ఇచ్చాడు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లక్షలు ఖర్చు చేసినా... ప్రభుత్వ విద్యే గెలుపు చూపించింది!

- పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అద్భుత ఫలితాలు.
- ప్రభుత్వ విద్యపై నమ్మకం మరింత బలపడింది.

**తిరుమలాయపాలెం, ప్రజావాణి:** ప్రస్తుతం విద్యా రంగంలో కార్పొరేట్ కళాశాలల దూకుడు పెరుగుతున్న నేపథ్యంలో, పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థ గొప్పతనాన్ని మరోసారి చాటిచెప్పాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ కళాశాలల్లో చదివించిన విద్యార్థులకు సమానంగా, కొన్నిచోట్ల మరింత మెరుగ్గా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మార్కులు సాధించడం విశేషంపరిమిత సదుపాయాలు, తక్కువ వనరులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ కళాశాలల్లోని ఉపాధ్యాయులు నిబద్ధతతో బోధించడం, విద్యార్థుల కష్టపాటు, తల్లిదండ్రుల నమ్మకం కలిసి ఈ విజయాలకు బాటలు వేసాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ స్థాయిలో ప్రతిభ కనబరచడం విశేషంగా నిలిచింది.




ఇటీవల వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పిండిప్రోలు ప్రభుత్వ కళాశాల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడం, పలువురు విద్యార్థులు డిస్టింక్షన్ మార్కులు సాధించడం ప్రభుత్వ విద్యా నాణ్యతను ప్రతిబింబిస్తోంది.ఈ ఫలితాలు తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. భారీ ఫీజులు, ఒత్తిడి, కఠినమైన షెడ్యూల్స్ కంటే, ప్రభుత్వ కళాశాలల్లో అందించే సమతుల్యమైన విద్య, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతోంది.ప్రభుత్వం కూడా ఇటీవలి కాలంలో విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక సదుపాయాల మెరుగుదల, డిజిటల్ క్లాసులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాలు వంటి అనేక చర్యలు చేపడుతోంది. ఈ చర్యలు ప్రభుత్వ విద్యను మరింత బలపరుస్తున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ,"ప్రభుత్వ కళాశాలల్లో చదివితే భవిష్యత్ లేదు అనే అపోహలను ఈ ఫలితాలు చెరిపేశాయి. సరైన మార్గదర్శకత, కృషి ఉంటే ఎక్కడైనా విజయం సాధించవచ్చు" అని పేర్కొన్నారు.విద్యార్థులు కూడా తమ విజయ రహస్యంగా క్రమశిక్షణ,ఉపాధ్యాయుల సహకారం, స్వయంకృషిని పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత..!

- జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్.
- వాహనదారులతో ప్రతిజ్ఞ..



**సిరిసిల్ల /ప్రజావాణి :** రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆఫీసులో సోమవారం ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. వాహనదారులందరూ భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, నిదానంగా ప్రయాణించడం, రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు.. ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలని లక్ష్మణ్ కోరారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆఫీసుకు వచ్చిన వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది కల్పన, రమ్య, సౌమ్య పాల్గొన్నారు.

# అశోక్‌నగర్‌లో అబాకస్ పోటీల్లో విద్యార్థుల అద్భుత ప్రతిభ

- అబాకస్ జిల్లా స్థాయి పోటిల్లో విద్యార్థుల ప్రతిభ.
- చిన్నారులకు బహుమతులకు ప్రదానం చేసిన కరస్పాండెంట్, ప్రిన్సిపాల్.

**సిరిసిల్ల, ప్రజావాణి** స్థానిక అశోక్‌నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం నిర్వహించిన అంగుల్య అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఎటువంటి కాలిక్యులేటర్, పెన్ను, పేపర్ సహాయం లేకుండా కేవలం వేళ్ల సహాయంతోనే అత్యంత వేగంగా కూడికలు, తీసివేతలు చేసి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు అభినందించగా, ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. అబాకస్ విద్య యొక్క ప్రాముఖ్యత, పిల్లల మేధస్సు అభివృద్ధిలో దాని పాత్రపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... అబాకస్ వంటి పద్ధతులు విద్యార్థుల ఆలోచనా శక్తి, ఏకాగ్రతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కలెక్టరేట్ గేట్ వద్ద ప్రయాణికులకు ఊరటనిచ్చే షెడ్ నిర్మాణం

● ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అధికారుల చర్యలు



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**కలెక్టరేట్ మెయిన్ గేట్ ముందు ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఎండ తీవ్రత సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముఖ్య నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్టాండ్ తరహాలో రేకుల షెడ్ నిర్మాణాన్ని ప్రారంభించారు.ప్రతిరోజూ కలెక్టరేట్ వద్దకు వచ్చే ప్రజలు, ఉద్యోగులు, ప్రయాణికులు ఎండలో నిలబడాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి షెడ్ నిర్మాణాన్ని ప్రారంభించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ షెడ్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికులు ఎండ, వర్షం నుండి రక్షణ పొందటమే కాకుండా, సౌకర్యవంతంగా వేచి ఉండే అవకాశం కలుగుతుంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం మంచి ముందడుగు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సరస్వతీ పుత్రిక దాసరి హర్షిత.



**దుబ్బపల్లి. మన ప్రజావాణి.** మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన దాసరి హర్షిత ఇంటర్ సెకండియర్ ఫలితాలలో 1000కి 973మార్కులు సాధించింది ఎంపీసీలో అత్యధిక మార్కులు కైవసం చేసుకున్న సరస్వతీ పుత్రిక కరీంనగర్ లోని సెంట్రల్ ఆఫ్ ఎక్స్. లెన్స్ స్కూల్లో చదివి అత్యధిక మార్కులు కైవసం చేసుకుని కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చింది దుబ్బ పల్లి గ్రామంలో ఆమె తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు ఇంకా గొప్ప చదువులు చదివి స్థిరపడాలని గ్రామస్తులు ఆమెకు తెలియజేశారు

# దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న విప్ విజయరమణరావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 13:**రక్తదాన శిబిరం ప్రారంభం విగ్రహావిష్కరణ, నివాళులు మంథని/పెద్దపల్లి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెమెంటోలు, మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.తదుపరి శ్రీపాద కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శ్రీపాదరావు నూతన విగ్రహాన్ని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి ఆవిష్కరించినివాళులర్పించారు.అలాగే మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో కూడా శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు, సూడా చైర్మన్, జిల్లా నాయకులు, కార్యకర్తలు, శ్రీపాదరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారుద

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో అరైవ్ ఆలీవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమం






**చిలుకూరు ఏప్రిల్13(ప్రజావాణి ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపెట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంలో అరైవ్ ఆలీవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా చిలుకూరు పోలీస్ వారు బేతవోలు గ్రామంలో రోడ్డు భద్రత గురించి గ్రామపంచాయతి ఆఫీసు వద్ద మీటింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు ఎస్ఐ బి.హనుమాన్ మాట్లాడుతూ రోడ్లపై మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు వారు సీట్ బెల్ట్ ధరించాలని, ప్రతి డ్రైవరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి వాహానానికి ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కొరినారు. ఇట్టి కార్యక్రమంలో బేతవోలు గ్రామ సర్పంచ్ వట్టికుటి నాగయ్య, ఉప సర్పంచ్ ఏడుకొండలు,చిలుకూరు మండల తహాశీల్దార్ దృవకుమార్ , పంచాయతీ సెక్రెటరీ రామారావు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు , లారీ డ్రైవరులు, ఆటో డ్రైవరులు, గ్రామ పెద్దలు హాజరైనారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది



**రేగొండ (ప్రజావాణి):-**పోలీసుల వివరాల ప్రకారం రేగొండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మోటం సదయ్య ం/శీ సాయిలు 48 సంవత్సరాలు ముదిరాజ్ అను అతను ఈరోజు తేదీ 13 04.2026 రోజున ఉదయం పదిన్నర గంటల సమయంలో తన బైక్ పై నారాయణపూర్ నుండి రేగొండ పాత బస్టాండ్ దగ్గరకు వచ్చి మూలమలుపు తిరుగుతుండగా పరకాల వైపు నుండి బస్సు అశీ TS 03 UC 6558 గల డ్రైవర్ ర్ అతివేగంగా జాగ్రత్తగా నిర్లక్ష్యంగా వచ్చి ఢీకొట్టగా మృతునికి తీవ్ర గాయాలై ఆరేపల్లి రిలీఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం 12.58 గంటలకు చనిపోయినాడు ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పేరు గుంటి రాహులు సన్నాఫ్ మల్లేష్ R/o జాతరవు పేట కాటారం మండలం అని గుర్తించారు ఈ సంఘటనపై పోలీసులు పరకాల మార్చురీ వద్దకు వెళ్లి ఫిర్యాదురాలు/ మృతుని భార్య ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై డి సుధాకర్ రేగొండ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలి!

● కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి...

● ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్.




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలుపరచాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ భారతదేశం ఒక వ్యవసాయ ప్రధాన దేశం. దేశ జనాభాలో 50 శాతం మందికి పైగా నేరుగా వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు.సుమారు 14 కోట్ల రైతు కుటుంబాలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నాయి. వరి, గోధుమ, మొక్కజొన్న, పత్తి, సోయాబిన్,చెరుకు వంటి పంటలతో పాటు పాడి, పశు సంవర్ధక రంగాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి.వ్యవసాయం బలంగా ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.రైతు అభివృద్ధి అంటే గ్రామీణ స్థిరత్వం, ఆహార భద్రత, సామాజిక సమానత్వానికి పునాది అని ఆయన అన్నారు. అయితే రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు కాలేదు అని స్పష్టంగా కనిపిస్తుంది. 2014 ముందు కేంద్ర ప్రభుత్వం కనీసం మద్దత ధరలకు చట్టబద్ధ గ్యారెంటీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సీ2 ం 50% ధరలు, 2022 నాటికి రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలు ఇచ్చింది. కానీ ఇవి అమలు కాలేదు. బదులుగా మూడు నల్ల చట్టాలను తీసుకువస్తే వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి అప్పగించే ప్రయత్నం చేసింది.రైతాంగం ఐక్యంగా 376 రోజులు పాటు పోరాటం చేసి ఆ చట్టం వెనక్కి తీసుకునేలా చేసింది. అయినప్పటికీ ప్రభుత్వం కొత్త విధానాల రూపంలో అదే దాడి కొనసాగుతుంది.ఈ పరిస్థితుల్లో ఫిబ్రవరి 10- 2026న కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం రైతాంగానికి తీవ్రమైన ముప్పు. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారతదేశంలో సుంకాలు పూర్తిగా తొలగించబడ్డాయి. ఇకపై సున్నా సుంకం అమలు అవుతుంది. అదే సమయంలో భారత ఉత్పత్తులకు అమెరికాలో సుమారు 18 సంవత్సరాలు కొనసాగుతుంది.అంటే ఇది పూర్తిగా అసమాన ఒప్పందం. దీని ప్రభావం ఇప్పటికే కనిపిస్తుందని ఆయన తెలియజేశారు. భారతదేశంలో అమెరికా వ్యవసాయ పరిస్థితులను పోలిస్తే ఈ ఒప్పందం ఎంత అన్యాయం స్పష్టమవుతుందని అని అన్నారు. ఈ ఒప్పందం దేశ ఆహార భద్రతకు కూడా ప్రమాదకరమని,ప్రభుత్వం అందించే సబ్సిడీలు, బోనసులు తగ్గించే ఒత్తిడి పెరుగుతుందని,ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో పంట బోనసులపై ఆంక్షలు విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది రైతులే కాకుండా దేశ ప్రజలందరికీ నష్టకరమని ఆయన తెలిపారు. తక్షణమే

-అమెరికా- భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పాందాన్ని రద్దు చేసుకోవాలి.

-రైతులకు సబ్సిడీలు, బోనస్ లు కొనసాగించాలి.

-రైతుల రుణాలను మాఫీ చేయాలి.

-నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం రద్దు చేయాలి.

-విత్తన,విద్యుత్ బిల్లులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గోలి ముసలయ్య, నరసమ్మ, లక్ష్మీ, ముసలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జెవి కాలనీ పార్క్‌లను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్

■ ఆర్కెపూడి గాంధీ అక్రమాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

■ జెవి కాలనీ పార్క్‌పై అక్రమ ఆక్రమణలు ప్రజా ఆస్తిని కాపాడాలి

■ పార్క్ మా హక్కు ఆక్రమణలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం

■ ప్రజల సమస్యలపై పోరాడుతాం ప్రజలతోనే ఉంటాం











**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13(మన సమగ్ర ప్రజావాణి): -**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్,గచ్చిబౌలి జెవి కాలనీ పార్క్‌పై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అడ్డుకోవాలని ,బీఆర్ఎస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు ధర్నా చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా,బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ -పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం, మరో భాగాన్ని వాహనాల పార్కింగ్‌గా వినియోగించడం,పెద్ద పెద్ద భవనాలు తమ బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకురావడం.ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు.ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది,ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోంది అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా ఆస్తి అయిన ఈ పార్క్‌ను కాపాడటం మనందరి బాధ్యత.అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలి.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అని గట్టిగా డిమాండ్ చేశారు.పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# జగిత్యాల బహిరంగ సభను విజయవంతం చేయండి

● ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ పిలుపు





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 13 (ప్రజావాణి):**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ.... తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభకు మండలం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ముఖ్యంగా, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీలో చేరుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, ఏప్రిల్ 20 సోమవారం సాయంత్రం 5 గంటలకు, జగిత్యాల గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా సభకు హాజరుకావాలని మండల కమిటీ స్పష్టం చేసింది. ఈ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని జగన్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, శానబండ సర్పంచ్ గాదం భాస్కర్, రాజారాంపల్లి ఉప సర్పంచ్ మెరుగు జానీ, గ్రామ శాఖ అధ్యక్షులు తనుగుల జగతి, ఉప్పు రాజయ్య, కొమ్ము సంజీవ్, గంధం తిరుపతి, చెల్పూరి లచ్చయ్య, చేరే శ్రావణ్, మారేడుపల్లి మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, సుధగోని శ్రీనివాస్, గంధం రవి, పడిదం వెంకటేష్, పడిదం నారాయణ, ఎండి రియాజ్, ముక్తి చందు, ఇప్పల రాజు, దేవి నరేష్, నలువాల అరవింద్, మెరుగు జంపయ్య, ముక్తి మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● సమ్మె విరమణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: ఐ కృష్ణ



OPPO F31 Pro 5G




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:**విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, సమ్మె విరమింప చేయాలని ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖకు చెందిన ట్రాన్స్‌కో, జన్కో, ఉత్తర--దక్షిణ డిస్కం కంపెనీలలో పనిచేస్తున్న సుమారు 20 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులు ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ సమస్యల పరిష్కారం కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఐ కృష్ణ మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం నెలల తరబడి ప్రభుత్వానికి, సంబంధిత శాఖ ఉన్నతాది కారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఉద్యోగులు పెట్టిన డిమాండ్లు కొత్తవి కావని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల అమలు కోరుతున్నారన్నారు.వారి ప్రధాన డిమాండ్లు: విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేసి ఏపీఎస్ఈసీ నిబంధనలు అమలు చేయాలి టీజీ ఎంపీడీసీఎల్‌ను పీజీ ఎస్పీడీసీఎల్‌లో విలీనం చేయాలి 2016 డిసెంబర్ 4కు ముందు అర్హతలు కలిగిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆర్టిజన్‌లుగా గుర్తించాలిపీస్ రేట్ కార్మికులకు జీవో నెం.11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి అదనపు భారం మోస్తున్న బిల్ కలెక్టర్లకు గృహ జ్యోతి పథకం ద్వారా ఉపశమనం కల్పించి,30 రోజుల పని దినాలు ఇవ్వాలి ఈ డిమాండ్లు న్యాయ సమ్మతమైనవని, రాజ్యాంగబద్ధమైనవని పేర్కొంటూ ప్రభుత్వం వెంటనే స్పందించి జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.ఈ వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఐ రాజేశం, ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు కిషన్ రెడ్డి, కే రమేష్, ఎస్ రవి, ఎస్ శ్రావణ్ కుమార్, సురేష్, అశోక్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# రాఘవేంద్ర హోటల్ ముందు పార్కింగ్ వివాదం

- వాహనాలు నిలుపుటకు ఇబ్బందులు.
- మున్సిపల్ అధికారుల కళ్ళముందే జరుగుతున్న తాతంగం.
- నిత్యం బిజీ గా ఉండే సర్కిల్ లో పార్కింగ్ స్థలం లేని వైనము.
- ప్రమాదలు జరుగుతే బాద్యులు ఎవరంటు ప్రశ్నలు...?
- పార్కింగ్ లేకుండా పరిమిషన్ ఎలా..?



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**నిత్యం వాహనాలు తిరిగే ప్రదేశంలో పార్కింగ్ లేక రోడ్డుపై నిలువుటకు తీవ్ర ఇబ్బందులకు గురించేస్తున్న రాఘవేంద్ర హోటల్ ముందు పార్కింగు సమస్య ఏర్పడింది. సరిసిల్ల పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద ఉన్న రాఘవేంద్ర హోటల్ ముందు పార్కింగా సమస్య తో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల రోడ్డుపై నిలిపే పరిస్థితి ఏర్పడింది. మున్సిపల్ అధికారుల కళ్ళముందు కనబడుతున్నా పట్టించుకునే నాధుడే కరువు అయ్యారు. పార్కింగ్ స్థలం లేకుండా పరిమిషన్ ఎలా వచ్చింది అంటూ పలువురిని ఆలోచింపా జేసే పరిస్థితి నెలకొంది.ప్రతి నిత్యం రద్దిగా ఉండే గాంధీ సర్కిల్ లో పార్కింగ్ వివాదం చోటు చేసుకోంది. ఏదైనా జరగరాని ప్రమాదాలు జరిగితే అధికారులు బాధ్యతః వహిస్తారా..? అంటూ వాహన దారులు ప్రశ్నిస్తున్నారు.
ఇప్పటికైనా ప్రమాదాలు జరగక ముందే పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# పినపాక నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి: రేణుకా చౌదరి గారికి సామాజిక కార్యకర్త కర్నె రవి విన్నపం.



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 14 :**మణుగూరు,పినపాక నియోజకవర్గ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పలు కీలక సమస్యలను పరిష్కరించి, ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి గారిని కోరారు. ఈ మేరకు మేడమ్ గారికి వినతిపత్రాం సమర్పించారు ప్రధాన డిమాండ్లు ఇవే:గ్రామ పంచాయతీగా మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలన్నది స్థానిక ప్రజల ప్రధాన కోరిక అని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.రైల్వే నిర్వాసితులకు న్యాయం: భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే పూర్తిస్థాయి పరిహారం చెల్లించి న్యాయం చేయాలన్నారు.విద్య ఉ ఉపాధి: మణుగూరుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలను ఇక్కడే శాశ్వత భవనంలో కొనసాగించాలని, అలాగే సింగరేణి ఓబి (OB) కంపెనీలలో స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.వైద్య సేవలు: మణుగూరు 100 పడకల ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేసి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ప్రాజెక్టులు ఉ రైళ్లు: కరకగూడెం మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే గతంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని విన్నవించారు.రైతు సంక్షేమం: అర్హులైన రైతులకు పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని మరియు ధాన్యం భద్రపరుచుకోవడానికి కోల్డ్ స్టోరేజ్/గోదాములు నిర్మించాలని కోరారు.పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ఈ సమస్యల పరిష్కారం ఎంతో అవసరమని,రేణుక చౌదరి గారు ప్రత్యేక చొరవ చూపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయించాలని కర్నె రవి ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదలకు సీఎం సహాయనిధి ఊరట:

- విప్ విజయరమణరావు
- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు -- దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:**పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక పెద్ద ఊరటనిచ్చే పథకమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని 304 మంది అంగన్వాడీ టీచర్లకు రూ.42.28 లక్షల విలువైన స్మార్ట్‌ఫోన్లు, 13 మంది దివ్యాంగులకు రూ.8.60 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే 513 మంది లబ్ధిదారులకు రూ.1.62 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, నాణ్యమైన వైద్య



సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైతే హైదరాబాద్ నిమ్స్‌లో కూడా వైద్యం అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. అంగన్వాడీ టీచర్లు స్మార్ట్‌ఫోన్లను వినియోగించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.



దివ్యాంగులకు ఆధునిక పరికరాలు అందించడం ద్వారా వారి జీవనోపాధికి ప్రభుత్వం తోడ్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



**ముదిగొండ ఏప్రియల్ 13 ప్రజావాణి:**ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు . వేసవి కాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన ఉదయం సాయంత్రం సమయంలో తప్ప మధ్యాహ్నం వేళలో బయటికి రాకూడదన్నారు .వృద్ధులు,గర్భిణీలు, చిన్నపిల్లలు ఈ ఎండ వేడిమికి అసలు బయటికి రాకూడదన్నారు.వడదెబ్బ కి గురికాకుండా ఎక్కువ మోతాదులో తాగునీరు, మజ్జిగ,కొబ్బరి నీళు , పండరసాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు,పానీయాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.వడదెబ్బ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని వైద్యాధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు

# మదనపల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. పావని

**మన ప్రజావాణి మదనపల్లి, ఏప్రిల్ 13:**మదనపల్లి పోలీస్ సబ్‌డివిజన్ నూతన డీఎస్పీగా బి. పావని సోమవారం బాధ్యతలు చేపట్టారు. 2023 బ్యాచ్‌లో నేరుగా డీఎస్పీగా ఎంపికైన ఆమెకు ఇదే తొలి పోస్టింగ్ కావడం విశేషం.బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆమె మదనపల్లిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూలమొక్క అందజేసి విధుల్లో చేరినట్లు తెలియజేశారు. డీఎస్పీకి ఎస్పీ శుభాకాంక్షలు తెలుపుతూ, సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణపై పలు సూచనలు చేశారు.మదనపల్లె పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రధాన కూడళ్లలో వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ పార్కింగ్, రహదారుల ఆక్రమణలపై కఠిన చర్యలు



తీసుకుని ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి ఉపశమనం కల్పించాలని ఆదేశించారు.అలాగే గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాలపై కఠినంగా వ్యవహరించాలని, మహిళలు మరియు విద్యార్థినుల భద్రత కోసం గస్తీ బలపరచాలని సూచించారు. బాధితులు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేసే విధంగా సిబ్బంది వ్యవహరించాలన్నారు. అనంతరం డీఎస్పీ అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ బి. పావని మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు మదనపల్లె ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడబోనని పేర్కొన్నారు.

# నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు -- నేడు గంగజాతర



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 13** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని చిట్రెడ్డిపల్లి గ్రామంలో గంగజాతర ఉత్సాహం గా నిర్వహించేందుకు గ్రామస్థులు సిద్ధమయ్యారు. మంగళవారం జరగనున్న ఈ జాతర సందర్భంగా సోమవారం నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.జాతర ఏర్పాట్లలో భాగంగా బెంగళూరులో నివాసముంటున్న కుప్పయ్యోళ్ళ రంగస్వామి గ్రామ ప్రజలందరికీ అభిషేకాల కోసం పూజా సామాగ్రి, కలశాలు అందజేసి, వాటిని తీసుకొచ్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపును వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం అమ్మవారి శిరస్సును ఆకుగుడిలో ప్రతిష్ఠించి, సంప్రదాయబద్ధంగా జంతు బలులు సమర్పించి భక్తులు తమ మొక్కలు తీర్చుకోనున్నారు.జాతర నేపథ్యంలో గ్రామంలో భక్తుల రాకపోకలు పెరిగి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అధికారులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

# పలాస జంట పట్టణాల్లో పెను ముప్పుగా ప్లాస్టిక్ కాలుష్యం

- పలాస లో ఫాస్టిక్ అమ్మకాలు ఆగలేదు ..
- ప్లాస్టిక్ నిషేధము పై దూకుడు తగ్గించిన కొత్త కమిషనర్
- భారీ ఎత్తున నిదేదిత ప్లాస్టిక్ పలాస కు అక్రమ దిగుమతి

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఎంతో పేరు తెచ్చుకున్న పలాస జంట పట్టణాల్లో నిషేధిత ప్లాస్టిక్ నిషేధము నీరుగారుతుంది . కొత్తగా వచ్చని కమీషనర్ శ్రీనివాస్ ఇక్కడ ప్లాస్టిక్ నిషేధము అమలు చేస్తామని కొన్ని అక్రమ ప్లాస్టిక్ గౌడన్లు తనిఖీలు చేశారు. అక్రమ ప్లాస్టిక్ కు నిల్వ చేసిన ప్లాస్టిక్ వ్యాపారులు పై చర్యలు తీసుకోవాలనే ప్రయత్నాలు చేశారు..అయితే అదంతా మాయల ఫకీర్ పక్కి లో సినిమా చూపించారని కొత్త కమీషనర్ శ్రీనివాస్ పై ఇక్కడ చర్చ జరుగుతుంది. అక్రమ ప్లాస్టిక్ నిషేధము ఇక్కడ కొత్త రకము బిజినెస్ సాగుతుంది.కొందరికి సింగల్ యూజ్ ప్లాస్టిక్ బదులు వేరే సంచులు వాడమని చెప్పి మిగతా వారందరూ సింగిల్. యూజె ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయినా పట్టించుకొని అధికారులు లేకుండా పోయింది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..నిజానికి ప్లాస్టి పై ఆందోళనకర విషయాలు వస్తున్నాయి.
సెకనుకు ఓ పెద్ద డంప్ ట్రక్ ప్లాస్టిక్ వ్యర్థాలు పోగు - 2040 నాటికి 280 మిలియన్? మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ఇక్కడ అక్కడ అన్న తేడా లేదు. ఎక్కడ వెతికినా ప్లాస్టిక్ కనిపిస్తోంది. ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వాడకుండా ఓ రోజు కూడా గడవదు.







అంతగా అందరి జీవితాల్లో భాగమైపోయింది ఇది. సౌకర్యంగా ఉంటోంది అనుకుంటున్న ఈ ప్లాస్టిక్ కారణంగానే సమస్యలూ వస్తున్నాయి. వాతావరణం పూర్తిగా పాడైపోయి రకరకాల రోగాలు తలెత్తుతున్నాయి. పీల్చుకునే గాలి నుంచి తినే ఆహారం వరకూ అన్నింట్లోనూ ప్లాస్టిక్ కణాలు కలిసిపోతున్నాయి. అందుకే శరీరం అంతా ప్లాస్టిక్ మయం అవుతోంది. ఈ ఆందోళనకర పరిస్థితుల మధ్య విడుదలైన ఓ నివేదిక మరింత గుబులు పుట్టిస్తోంది.నీళ్లలో ఎంత ప్లాస్టిక్ కలిపి తాగుతున్నారు? మీరు తీసుకునే ఆహారంలో




ఎంత ప్లాస్టిక్ మిక్స్ చేసుకుంటున్నారు? ఈ ప్రశ్నలు కాస్త విచిత్రంగా అనిపించినా జరుగుతున్నది మాత్రం ఇదే. ప్లాస్టిక్‌ను ప్రత్యేకంగా కలపాల్సిన పని లేదు. అదే అన్నింట్లోనూ కలిసిపోతోంది. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో ప్లాస్టిక్ నిషేధము అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు..

# ఎయిర్టెల్ టవర్ నిర్మాణం వెంటనే నిలిపివేయాలి

- కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వాకర్స్ అసోసియేషన్



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 13:**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో నిర్మాణం జరుగుతున్న ఎయిర్టెల్ టవర్ ను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం సమర్పించారు.టవర్ నుంచి వెలువడే రేడియేషన్ ప్రభావం వల్ల పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, అలాగే గ్రౌండ్‌లో నిత్యం వ్యాయామం చేసే వాకర్స్, ప్లేయర్స్‌కు కూడా ఇబ్బందులు కలుగుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎయిర్టెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు.ఈ విషయం పై తక్షణ చర్యలు తీసుకొని, నిర్మాణాన్ని నిలిపివేయాలని వాకర్స్ అసోసియేషన్ నాయకులు దుర్గం ప్రభాకర్, చీమలపాటి రాజేశం తదితరులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# మందమర్రి లో సహారా బాధితుల ధర్నా

- కాల పరిమితి దాటిన డబ్బులు చెల్లించటం లేదని ఆందోళన

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 13:**మంచిర్యాల జిల్లా మందమర్రి సహారా కార్యాలయం ముందు సోమవారం రోజున సహారా బాధితులు ధర్నా నిర్వహించారు. డిపాజిట్ కాలపరిమితి ముగిసినప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్నా మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వడం లేదని ఆందోళన చేపట్టారు. మా డబ్బులను మాకు చెల్లించాలని ఆందోళన, ధర్నా చేసిన బాధితులు. సహారా ఇండియా సంస్థ లో మేము ఫిక్స్ డిపాజిట్ చేసిన డబ్బులకు కాలపరిమితి దాటిపోయి 4-5 సంవత్సరాలు గడుస్తున్నా, సహారా యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడానికి నిరసనగా బాధితులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ చేత బూని నిరసన వ్యక్తం చేశారు.



సహారా ఇండియాలో మేము కట్టిన డబ్బులను వెంటనే చెల్లించాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సహారా బాధితులు పేర్కొన్నారు. లక్షలాది మంది సహారా బాధితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా లోని ఎం ఎల్ ఏ లు , రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సహారా బాధితుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా బాధితులు విజ్ఞప్తి చేశారు. బాధితులు అందరూ కలిసి మా డబ్బులు మాకు వెంటనే ఇప్పించండి అని మందమర్రి సహారా ఇండియా మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, సహారా ఇండియా బాధితులు గజెల్లి వెంకటయ్య , సిహెచ్ సంజీవ్ , డి. రాజమౌళి , రామ్ నరేష్ బాబు , సి హెచ్. సంపత్ , ఎస్ మధు , దుర్గం మల్లేశ్వరి , భేరి రమాదేవి , దూత లక్ష్మి , పాషా , అబేదా తదితర బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి



**ప్రజా వాణి వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 13:** పెద్దేముల్ మండలం తట్టేపల్లి గేటు సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగం తో వచ్చిన లారీ,స్కూటీని బలంగా ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతులు తాండూరు నుండి జహీరాబాద్‌కు స్కూటీపై వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఎదురుగా వస్తున్న లారీ స్కూటీని ఢీకొనడంతో,వాహనంపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలతో పాటు ఒక చిన్నారి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు.

మంగళవారం ,
ఏప్రిల్ 14 , 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# కరకగూడెంలో ఘనంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు




**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఏప్రిల్ 13** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "ఎరైవే అలివే " కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మార్గదర్శకత్వంలో సర్పంచ్ పోలెబోయిన సుజాత, ఉప సర్పంచ్ బుడగం రాము అధ్యక్షతన కరకగూడెం ఎస్సై పి.వి.ఎన్. రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోలెబోయిన సుజాత మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రయాణాల సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ, పోలీసుల నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు. ప్రజలందరూ అధికారులకు సహకరించి రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ముందుకు రావాలని కోరారు.అనంతరం ఎస్సై పి.వి.ఎన్. రావుతో కలిసి మండల కేంద్రంలోని రోడ్లపై ఉన్న గుంతలను పంచాయతీ సిబ్బందితో పూడ్చించారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి బి. రామకృష్ణ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, జీపీఓ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ మరియు మేట్లకు శిక్షణ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 13** ఈరోజు గరిడేపల్లి మండలంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా 2026-27 సంవత్సరం నకు సంబందించిన మేట్స్ లకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది,పేస్ authentication యాప్ కొత్తగా వచ్చినందున ప్రతి ఒక్కరిని ప్రతి రోజు ప్రతి ఒక్కరిని ఫోటో తీయవలసి ఉన్నందున వర్కింగ్ మేట్స్ ను గ్రామ పంచాయతీ నుండి సెలెక్ట్ చేసి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది,ఈరోజు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ సరోజ గారి అధ్యక్షతన NMMS (National mobile monitoring attendence)దగురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ గారు, ఏపీఓ రాయికింది సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సురేష్ హారిక, శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ పవన్ ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు మేట్స్ పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుంటే కార్యాలయ ప్రవేశం లేదు

- తహసీల్దార్ స్రవంతి కఠిన నిర్ణయం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 13:**హెల్మెట్ లేని వాహనదారుల కు తహసిల్దార్ కార్యాలయంలోకి అనుమతి లేదని తహసిల్దార్ స్రవంతి అన్నారు. ఇటీవల గరిడేపల్లి మండలంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఆమె కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇకపై టూ వీలర్‌పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి లోపలికి అనుమతి ఉండదని, నిబంధన ఉల్లంఘించిన వారికి ప్రభుత్వ సేవలు అందించబడవని హెచ్చరించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణ నష్టాలకు దారితీస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు.

# ఏప్రిల్ 25న సిద్దిపేట పోలీస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

- 1500 పైగా ఉద్యోగాల అవకాశాలు





**సిద్దిపేట,ఏప్రిల్13(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఉద్యోగ మిత్ర" మెగా జాబ్ మేళా ఏప్రిల్ 25న జరగనుంది.ఈ విషయాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ వెల్లడించారు. మార్క్‌క్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వివిధ కంపెనీల ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లపై చర్చించి తేదీని ఖరారు చేశారు.ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్, రిటైల్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలకు చెందిన 120కు పైగా కంపెనీలు పాల్గొననున్నాయి. మొత్తం 1500కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.పోలీస్ శాఖ సామాజిక బాధ్యతగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

# ఘనంగా బిపి మండల్ 44 వ వర్ధంతి

- బిసి కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 13:** మందమర్రి పట్టణంలోని జయశంకర్ సార్ చౌరస్తాలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 44 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత బుర్ర ఆంజనేయులు గౌడ్ వహించగా,ముఖ్య అతిథులుగా బీసీ కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ, మందమర్రి పట్టణ అధ్యక్షులు చిలగన సుదర్శన్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ మండల్ 25 ఆగస్టు 1918 జన్మించారు. 13 ఏప్రిల్ 1982లో మరణించారు.బిందేశ్వర్ ప్రసాద్ భారతదేశంలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసమై బీపీ మండల్ కమిషన్ భారతదేశం అంత పర్యటించి బీసీ కులాల మీద



వారి ఆర్థిక స్థితిగతుల పైన విద్య ఉద్యోగాలపైన నివేదిక తయారు చేసి భారత పార్లమెంటుకు నివేదికను అందజేశారు. ఈ నివేదికలో బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడిపోయారని వారికి రిజర్వేషన్లు కల్పించాలని,ఈ రిజర్వేషన్లు ఆధారంగా వారి యొక్క స్థితిగతులు కూడా మార్పు వస్తానని పార్లమెంటుకు తెలియజేశారు. అందులో భాగంగానే బీసీలకు విద్య ఉద్యోగాలలో స్థానిక సంస్థలు 27% రిజర్వేషన్ అమలు చేస్తున్నారు.చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని మండల కమిషన్ నివదికలో తెలియజేశారు. అయిన బీసీలకు చట్టసభలు రిజర్వేషన్ కల్పించడంలో పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయి .ఇప్పటికైనా బీసీలకు చట్టసభలో 50% రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా పాలక పక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మంకు రమేష్,వెంకటేశ్వర్ గౌడ్,మాయా తిరుపతి యాదవ్, రంజిత్ గౌడ్,రజక సంఘం నాయకులు రాములు,శంకర్ గౌడ్,బై రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సరైన పోషణ – ఆరోగ్య తెలంగాణ లక్ష్యం అని గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం మరియు అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. సి.డి.పి.ఓ ఉమ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. అంగన్వాడి టీచర్లకు



స్మార్ట్‌ఫోన్ల పంపిణీ ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందని చెప్పారు. గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్య వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం సులభతరం అవుతుందని,గతంలో 16 రిజిస్టర్లలో నమోదు చేయాల్సిన పనిని ఇప్పుడు సాంకేతికత ద్వారా సులభతరం చేసినట్లు తెలిపారు.పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా 15 రోజుల పాటు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంతో పాటు, గర్భిణీలు, బాలింతలు,చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించనున్నట్లు చెప్పారు.ప్రతి నెల మొదటి వారంలో పిల్లల ఎత్తు, బరువులను కొలిచి డిజిటల్ యాప్స్‌లో నమోదు చేస్తే పోషణ లోపాలను త్వరగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడి టీచర్లు,వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్

- వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** భారతరత్న, ప్రపంచ మేధావుల్లో ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాయడం భారతీయులకు గొప్ప వరమన్నారు. ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడుపై ఉందన్నారు. ఒకప్పుడు మన దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే మనువు సిద్ధాంతం ఉండేదని, ఆ రాజ్యాంగంలో మనుషులను మనుషులుగా గుర్తించకుండా హీనంగా చూసే రోజులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1948లో భారత రాజ్యాంగం రచించారన్నారు. భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11



నెలలు నిద్రాహారాలకు దూరంగా ఉండి అహర్నిశలు కృషిచేసి రాజ్యాంగ రచనకు అంకితమయ్యారని తెలిపారు. ధనిక, పేద, మత, వర్గ బేధం లేకుండా దేశ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించారని ఆయన వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని తెలిపారు. న్యాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు ఉండాలని 1951 ఫిబ్రవరి 5న హిందూ కోడ్ బిల్లు పార్లమెంట్లో పెట్టారని, బిల్లు వీగిపోవడంతో తన మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఉన్నత ఆశయాలతో జీవితాన్ని అంతా సమాజానికి అంకితం చేశారని కొనియాడారు. నేటికీ ఆయన ఆశయాలు పూర్తిగా నెరవేర లేకపోయాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకెళ్లాలని, ఆయన కన్న కలలను సాకారశీ అయ్యే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బమ్మిడి దుర్యోధనరావు కోరారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా

- వికారాబాద్ జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "అరైవ్ అలైవ్"కార్యక్రమం,
- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 13:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా,రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్"కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్ నేతృత్వంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన వారోత్సవాల మొదటి రోజున,వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా,జిల్లా ఎస్పీ అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి ప్రాణం విలువైందని,రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం నిబంధనలు అమలు చేయడం వల్ల మాత్రమే కాకుండా,ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు కేవలం అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చిన్నపాటి నిర్లక్ష్యాలే పచ్చని కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం



చేయడమే"అరైవ్ అలైవ్"ప్రధాన ఉద్దేశమని తెలియజేయడం జరిగింది.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ మాట్లాడుతూ ,క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన 8 నుండి 9 మంది సభ్యులతో 'గ్రామ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్‌వాడీ మరియు ఆశా వర్కర్లు,యువజన సంఘాలతో పాటు కనీసం ముగ్గురు మహిళా సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని,వీరంతా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.ప్రతి ఎస్హెచ్వో మరియు ఎంపీడీఓ తమ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ,రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం,రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం



వంటి పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు. ట్రాక్టర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం మరియు రోడ్ల సమతలీకరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.రోడ్డు భద్రత ప్రచారం కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, సమాచారాన్ని వేగంగా చేరవేస్తామని ఎస్పీ వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు,నిబంధనల పాటింపునకు సంబంధించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు,వివిధ శాఖల సమన్వయకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమ్మె పట్ల మంత్రిగారి జోక్యం చేసుకోవాలి.

- ఎర్రవెల్లి ముత్యంరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి.

**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు విద్యుత్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె ఆరో రోజుకు చేరుకుంది ఈరోజు సిఐటియు పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు సమ్మె శిబిరాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని గొంతె మ్మ కోరికలు కోరడం లేదని కనీస డిమాండ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారని అన్నారు మీరు సమ్మె పట్ల రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని కోరారు అలాగే విద్యుత్తు పర్మినెంట్ ఉద్యోగులు సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సురేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొరింకల సురేష్ విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రోడ్డు నియమాలు పాటించి.. ప్రాణాలు కాపాడుకుందాం.

- చెన్నారావుపేటలో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం.





**చెన్నారావుపేట ఏప్రిల్ 13 (ప్రజావాణి) :**వాహనదారులు విధిగా రోడ్డు రవాణా నిబంధనలు పాటించాలని, తద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని నెక్కొండ సీఐ శ్రీనివాస్ చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాటు పలు గ్రామాల్లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో మన వెనకాల వచ్చే వారు, ఎదురుగా వచ్చే వ్యక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సంయమనంతో వాహనాలను నడపాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలు పాటిస్తామని, హెల్మెట్ లేకుండా వాహనం నడపబోమని ప్రజలతో పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాయికల్:ఏప్రిల్ 13(ప్రజావాణి) :**రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. "చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే నినాదంతో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంతరావు,రతిలాల్, లక్ష్మి,రాజశేఖర్,మహేష్,జీవన్ రెడ్డి,శంకరయ్య, ఆనంద్,బాలమురళి, మల్లారెడ్డి,రజిత,కృష్ణ ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి టిప్పర్ల ధ్వంసంపై చర్యలు తీసుకోవాలి:

- సానికొమ్ము రాంరెడ్డి
- డబ్బులు డిమాండ్ చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణ -- పోలీసులకు ఫిర్యాదు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:**తన మట్టి టిప్పర్లకు అడ్డుపడి వాహనాల అద్దాలు ధ్వంసం చేసి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లికి చెందిన మట్టి వ్యాపారి సానికొమ్ము రాంరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామ పరిధిలోని పట్టా భూమిలో మట్టి త్రవ్వకాలు, తరలింపుకు ప్రభుత్వ అనుమతితో నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహిస్తున్నానని తెలిపారు. 2023 నుంచి 2028 వరకు కార్యకలాపాలకు హైకోర్టు అనుమతి పొందినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వే బిల్లులు జనరేట్ చేస్తూ, రాయల్టీ రూపంలో జిల్లా ఖజానాకు ఆదాయం సమకూరుస్తున్నానని చెప్పారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా సహకరిస్తూ సమ్మక్క జాతరకు సుమారు రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి తన వద్ద రూ. 5 లక్షలు డిమాండ్ చేశారని, ఇవ్వకపోతే టిప్పర్లు నడవనివ్వమని బెదిరించారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో ఆదివారం అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల సహకారంతో తన వాహనాలను అడ్డుకొని అద్దాలు పగులగొట్టి నష్టం కలిగించారని చెప్పారు. ఈ ఘటనపై పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అక్రమ మట్టి త్రవ్వకాలపై ఇప్పటికే పలుమార్లు కలెక్టర్, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులతో వ్యాపారం చేస్తున్న తనకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**రాయికల్;ఏప్రిల్ 13 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ హాస్పిటల్ వైద్యులు స్నేహ,గాయత్రి మొత్తం 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,21 మందిని కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. రిఫర్ చేసిన వారికి మంగళవారం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి,ప్రతిమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన,మార్కెటింగ్ సిబ్బంది ప్రకాష్ రావు, శ్యామల,ఉపసర్పంచ్ మూగల సంజీవచారి,మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,గ్రామీణ వైద్యులు జలంధర్,ప్రసాద్,వార్డు సభ్యులు రాము,కొమురయ్య,శేఖర్,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజమే లక్ష్యం కావాలి

- జయముఖి ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు.
- అవగాహన కల్పించిన విద్యార్థుల నాటిక







**చెన్నారావుపేట, ఏప్రిల్ 13(ప్రజావాణి) :**మండల కేంద్రంలోని జయముఖి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో పొగాకు వ్యతిరేక చైతన్య ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రజలను ఆలోచింపజేసింది. పొగాకు ఉత్పత్తుల వల్ల వచ్చే క్యాన్సర్ ఊపిరితిత్తుల వ్యాధులు ఒక కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేస్తాయో విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి వాహ్వా అనిపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యదా నిషాత్ ఫాతిమా మాట్లాడుతూ.. పొగాకు మహమ్మారి వ్యక్తికే కాకుండా సమాజానికి శాపమని, యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పప్పుల కీర్తి ప్రియ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఫార్మసీ విద్యార్థులపై ఉందన్నారు. మరో ప్రొఫెసర్ రమ్య మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండటం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపు శ్వేత మాట్లాడుతూ.. సేవా శిబిరాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి పొగాకు అనర్థాలపై ప్రచారం చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం వాలంటీర్లందరూ పొగాకు రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. వారం రోజులుగా చేపట్టిన స్వచ్ఛ భారత్ వ్యాక్సినేషన్ అవగాహన, హెల్త్ క్యాంప్ నివేదికలను సమర్పించారు. చురుగ్గా పాల్గొన్న వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలాసలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొత్త భవనాము త్వరిత గతిన నిర్మాణం చేపట్టాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష కు కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ విషయమై గతంలో 08-05-2025 తేదీన లేఖ ద్వారా రాష్ట్ర న్యాయశాఖ మంత్రికు కోరడం జరిగిందని పేర్కొన్నారు. 1987--88 సంవత్సరాల్లో నిర్మించిన పాత కోర్టు భవనం కాలక్రమేణా బలహీనంగా మారి వినియోగానికి అనర్హంగా మారడంతో దాన్ని కూల్చివేసారు అప్పటి నుంచి కోర్టు అద్దె భవనంలో పనిచేస్తుండటంతో న్యాయవాదులు, సిబ్బంది, వాదివాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. స్థలాభావం, సరైన సౌకర్యాల లేమి కారణంగా కోర్టు కార్యకలాపాలు కూడా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. కొత్త కోర్టు భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతులు, అంచనాలు, టెండర్ ప్రక్రియలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని తెలియజేశారు. ఈ ఆలస్యం న్యాయవర్గం మరియు ప్రజలకు నిరంతర ఇబ్బందులు కలిగిస్తున్నదని చెప్పారు. కావున, త్వరలో మంత్రిగారికి మరోసారి లేఖ ద్వారా కోరుతామని. త్వరలో భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కూనవరం మండలం గండికొత్తగూడెం గ్రామం సి పి ఎం పార్టీ నుండి తెలుగు దేశం పార్టీ లోకి 24 కుటుంబాలు వలసలు







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 13:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం. కూనవరం మండలం. గండికొత్తగూడెంలో సీపీఎంకు భారీ షాక్ టీడీపీలోకి 24 కుటుంబాల చేరిక కూనవరం: గౌరవ. శాసనసభ్యులు మిర్యాల శిరీష దేవి గారి సూచన మేరకు, కూనవరం మండల పరిధిలోని పెద్దార్కూరు పంచాయతీ గండికొత్తగూడెం గ్రామంలో సీపీఎం పార్టీకి భారీ ఊహించని దెబ్బ తగిలింది. తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, అభివృద్ధి లక్ష్యాలకు ఆకర్షితులైన సుమారు 24 కుటుంబాలులి సీపీఎంను వీడి టీడీపీలో చేరారు. తమ గ్రామం అభివృద్ధి చెందాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మండల నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు మాజీ మండల అధ్యక్షులు గాడేసుల ప్రేమ్ చంద మడకం చిన్ని(మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ) సోమక సత్యనారాయణ (మండల కోశాధికారి మోసం రాము (క్లస్టర్ ఇంచార్జి) పైదా రాజు, కూర సింగయ్య. చిచ్చడి అప్పారావు (గ్రామశాఖ అధ్యక్షులు) ధర్ముల లక్ష్మన్, ఆసు కార్తీక్ సీనియర్ నాయకులు చిచ్చడి నారాయణ పాపారావు చేరికల వివరాలు: గండికొత్తగూడెం గ్రామానికి చెందిన పొడియం బుచ్చిరాజు, పొడియం లక్ష్మణ్, తెల్లం రవి, దర్ముల రాజు, పొడియం భద్రయ్య ల ఆధ్వర్యంలో ఈ 24 కుటుంబాలు పార్టీలో చేరాయి. నాయకుల ప్రసంగం:మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ.. "గౌరవ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి గారి నాయకత్వంలో కూనవరం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. పార్టీ విధివిధానాలు నచ్చి చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. గండికొత్తగూడెం గ్రామ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం" అని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారి అభివృద్ధి విజన్ మరియు ఎమ్మెల్యే గారి పనితీరుపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆలూరు లో బడిబాట కార్యక్రమం



**రాయికల్: ఏప్రిల్13 (ప్రజావాణి):**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపెల్లి సతీష్, గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సల్ల మహేష్ వారి ఇద్దరు కుమారులు స్నేహిత్ రెడ్డి,తన్విష్ రెడ్డి లను 4 వ తరగతి,1వ తరగతి నందు అడ్మిషన్ తీసుకొని చేర్పించారు. అనంతరం సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ అందరికి ఆదర్శంగా అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపసర్పంచ్ తమ పిల్లలను అడ్మిషన్ తీసుకొని చేర్పించడం అభినందనీయమని,మిగతా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత,సాయికృష్ణ,రమేష్ రెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య విద్యాభివృది కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చిలుక సంజీవ్,నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్,మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రమ్య,,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుంచి జాగ్రత్తలు తీసుకోండి:

- జిల్లా వైద్య అధికారి హెచ్చరిక
- ప్రమోద్ కుమార్
- పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు సూచనలు ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:**జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ వడదెబ్బ (హీట్ వేవ్) కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు, మరణాలను నివారించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ప్రమోద్ కుమార్ సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే తలపై గుడ్డ, టోపీ ధరించడం, గొడుగు ఉపయోగించడం తప్పనిసరి అన్నారు. తరచుగా నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని, తేలికపాటి, లేత రంగు దుస్తులు ధరించాలని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. బయట నిలిపిన వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం, అధిక కాఫీ, టీ వంటి పానీయాలను తగ్గించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలుగా అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ మరియు ఇతర సదుపాయాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందినప్రణతి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన

- నియోజకవర్గం ఇంచార్జి బీఎస్పీ నాయకులు అంబాల ప్రభు



**జమ్మికుంట ఏప్రిల్ 13 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన చిట్యాల ఇంద్ర ఓదెలు కుమార్తె ప్రణతి 24 అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పూలమాల వేసి ఘన నివాళులుఅర్పించారుమృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలనివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పరమర్శించారుఈ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ ) ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, నాయకులు రమేష్, ప్రవీణ్, శ్రీకాంత్, యుగంధర్, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గ్రామ సభ పెట్టండి

- దంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రదేశం లో ఉన్న ఐలోని దేవాలయం లో పట్నాలు కార్యక్రమం లో అందరూ పాల్గొనాలి
- డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించం
- అఖిలపక్షంతో భారీ ఆందోళనలు చేపడతాం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట ఏప్రిల్ 13( ప్రజావాణి):** హుజురాబాద్ పట్టణంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్ష 22వ రోజుకు చేరుకుందిఈ సందర్భంగా దీక్షలో హుజురాబాద్ క్లబ్ సభ్యులు పాల్గొనగా, వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు



ప్రకటించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజలు 22 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కోసం సుమారు 500 ఎకరాల భూమి సేకరించినట్లు సమాచారం ఉందని, వెంటనే ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలనిడిమాండ్.చేశారుఅలాగే సుడా చైర్మన్ హుజురాబాద్ ప్రజలు డంపింగ్ యార్డ్ కావాలని కోరుకుంటున్నారని చెబుతున్నారని, నిజంగా ప్రజలు కోరుకుంటున్నారో లేదో తెలుసుకోవాలంటే గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని అన్నారు. గ్రామ సభలో ప్రజలే వాస్తవ పరిస్థితిని వెల్లడిస్తారని ప్రజలే మీకు బుద్ధి చెబుతారనివ్యాఖ్యానించారుప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోక పోతే జే ఏ సి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు డంపింగ్ యార్డ్ వల్ల 9 మండలాల ప్రజల ఆరోగ్యం పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంటూ ఆ మండలాల ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతంచేస్తామని తెలిపారుఅఖిలపక్షం ఏర్పాటు అనంతరం లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని, ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం లేదా మా పాలక వర్గం ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనకు అంగీకరించి సంతకం చేసినట్టు నిరూపిస్తే దేనికి ఇన సిద్ధం అని సవాల్ విసిరారు లేనిపక్షంలో తమ పై ఆరోపణలు చేస్తున్న వారు తమ పదవులకు రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలిఅనిడిమాండ్.చేశారుఈనెల 19న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో నిర్వహించనున్న మల్లన్న పట్నాలు కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సిరిసిల్ల గాంధీ ఏరియాలో ట్రాఫిక్ కష్టాలు

- రాఘవేంద్ర హోటల్ వద్ద పార్కింగ్ లేక రోడ్లపై వాహనాల రద్దీ.
- అనియంత్రిత పార్కింగ్‌తో తీవ్ర అంతరాయం.
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు.
- ట్రాఫిక్ పోలీస్ ఎన్ ఓ సి, మున్సిపల్ అధికారుల అనుమతులపై ప్రశ్నలు.




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** సిరిసిల్ల పట్టణంలోని గాంధీ ఏరియా ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతోంది. బిజీ ప్రాంతంగా ఉన్న ఈ సెంటర్‌లో వాహనాలు రోడ్డు పైనే నిలిపివేయడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.ఈ క్రమంలో గాంధీ ఏరియాలో ఉన్న రాఘవేంద్ర హోటల్ వద్ద పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. హోటల్‌కు వచ్చే కస్టమర్లు వాహనాలను రోడ్డు పైనే పార్క్ చేయడం వల్ల తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి.స్థానికులు చెబుతున్న ప్రకారం, ఇప్పటికే ఇరుకైన రోడ్లు, అధిక జనసంచారం ఉండటం వల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ సహజంగా పెరుగుతోంది. దీనికి తోడు పార్కింగ్ సౌకర్యం లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ట్రాఫిక్ నియంత్రణ పరంగా ట్రాఫిక్ పోలీస్ (ఎన్ ఓ సి) అవసరం ఉన్నప్పటికీ, ఇలాంటి రద్దీ ప్రాంతాల్లో అనుమతులు ఎలా మంజూరు. అవుతున్నాయన్న అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రధాన సమస్యలు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

1,హోటల్ వద్ద అధిక రద్దీ

2,ట్రాఫిక్ పోలీస్ అనుమతులపై స్పష్టత లేకపోవడం

3,మున్సిపల్ అధికారుల పర్మిషన్ లపై సందేహాలు

ప్రజల ఆందోళన

ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర సమయాల్లో కూడా రాకపోకలు సాఫీగా సాగడం లేదని వాపోతున్నారు.

హోటళ్లకు పార్కింగ్ సౌకర్యం ఉండేలా చర్యలు

సిరిసిల్ల గాంధీ ఏరియాలో రాఘవేంద్ర హోటల్ వద్ద కొనసాగుతున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలతో పాటు ట్రాఫిక్ పోలీస్ (ఎన్ ఓ సి) అంశంపై కూడా అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత ఎమ్మెల్యే జీఎస్సార్

**ప్రజావాణి శాయంపేట :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.వేగ పరిమితులను గౌరవించడం,హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం వంటి చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడగలవని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో మండల అధికారులు పోలీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు మండల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# ఇండ్ల గణన పారదర్శకంగా నిర్వహించాలి:

- భారతి హోళ్శికేరి
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణపై అధికారులకు సూచనలు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 13:** జనగణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్శికేరి సూచించారు.సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన ప్రక్రియను కచ్చితత్వంతో నిర్వహించాలని తెలిపారు. ఇందుకు ఇండ్ల జాబితా బ్లాక్‌లను రూపొందించడం, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు.ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని




పేర్కొన్నారు. ఇండ్ల గణన, జనగణన వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల



భవన సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఈడీఎం కవిత, సి సెక్షన్ సూపరింటెండెంట్ కుమారస్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరి బాధ్యత..

- ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..
- మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ జిలాని..

**కోదాడ, ఏప్రిల్ 13/ ప్రజావాణి :** రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ జిలానీ అన్నారు. సోమవారం కోదాడలోని పెరికా హాస్టల్‌లో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారు. ప్రమాదం జరిగిన మొదటి గంట 'గోల్డెన్ అవర్'లో బాధితులకు సాయం చేయాలని కోరారు. సాయం చేసే వారికి ప్రభుత్వం 'రాహ్‌వీర్' పథకం కింద నగదు పురస్కారం అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 18 వరకు సాగే ఈ అవగాహన వారోత్సవాల్లో వాహనదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం లారీ అసోసియేషన్ అధ్యక్షుడు స్థానిక కౌన్సిలర్ తూనం కృష్ణ మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కరెంటు ఏఈ నరసింహా నాయక్, నాయకులు రహీం, జనార్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, సైదులు, వెంకటయ్య, సత్యనారాయణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# మే 11న గృహ గణన పై ఏర్పాట్లను వేగవంతం చేయాలి....

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచించిన రాష్ట్ర జనగణన అధికారి భారతి హోళికేరి.

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13:** రాష్ట్రంలో మే 11వ తేదీన నిర్వహించనున్న గృహ గణన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన అధికారి భారతి హోళికేరి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గృహ గణనపై అవసరమైన సూచనలు అందించారు .అలాగే , గృహ గణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలలో అవగాహన కల్పించాలని , ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గణన వివరాలు సరిగ్గా అందించాలని కోరారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని , ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్ల నియామకం , మండల స్థాయిలో శిక్షణ



కార్యక్రమాలు పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని , ఇండ్ల గణన , జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యా వంతులు , ఉద్యోగులు తదితరులు



ముందుండి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన అదనపు గణనాధికారి భాస్కరరావు , జిల్లా సెన్సస్ అధికారి జయమ్మ , సీపీఓ కార్యాలయ సిబ్బంది , రమేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి

- ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 13:** సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల టెండర్ల విషయంలో అధికారులు అవలంబిస్తున్న అసంబద్ధ ప్రక్రియల వల్ల టెండర్లలో లోపాలు జరిగి, ఆ ఉపాధిని నమ్ముకునే కాంట్రాక్టు కార్మికులు రోడ్డుపాలవుతున్నారు. గత రెండు నెలలుగా మందమర్రి డివిజన్లో ఎస్ ఎన్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ టెండర్ రాకపోవడంతో దాదాపుగా 220 కుటుంబాలు రోడ్డు పాలైతే, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిరసన, ఆందోళన పోరాటాలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా 7 వ రోజు మందమర్రి సిఐటియు ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా బి.మధు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,దూలం శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సింగరేణి టెండర్లలో అధికారులు అవలంబిస్తున్న అసంబద్ధ ప్రక్రియల వల్ల టెండర్ ప్రక్రియలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తిస్థాయిలో జరగకముందే ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3




టెండర్లు తీసి ,తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయడం వల్ల ఆ కాంట్రాక్టర్లకు సర్టిఫికెట్లలో ఉన్న లోపాలను గుర్తించి ,టెండర్ లను హోల్డ్ లో పెట్టడం జరుగుతుంది. దీనివల్ల చివరకు కోర్టులకు సైతం కాంట్రాక్టర్లు వెళ్లడం ,రోజుల తరబడి టెండర్లు ఆగిపోవడం జరుగుతుంది. దీనివల్ల అదే పనిని నమ్ముకుని బతుకుతున్న వందల మంది కార్మికులు రోడ్డున పడుతున్నారు. అధికారులు చేసే ఈ నిర్లక్ష్య వైఖరి వల్ల కార్మిక కుటుంబాలు ఎందుకు రోడ్డున పడాలి . దీనిపైన సింగరేణి యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదు. పదేపదే సింగరేణి వ్యాప్తంగా ఇదే జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తమ తీరు మార్చుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం విచారకరం. డ్యూటీలో బాధ్యతగా వ్యవహరించకుండా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సింగరేణి సంస్థ యొక్క ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా అధికారులు వ్యవహరించడం, దానిపైన సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించకపోవడం అనేక అనుమానాలకు బీజం వేస్తుంది. దీనిపైన సింగరేణి యాజమాన్యం పూర్తి స్థాయిలో ఒక విచారణ కమిటీని వేసి, ఇందులో జరుగుతున్న లోపాలను అందుకు బాధ్యతగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠినంగా చర్యలు తీసుకుంటే తప్ప, ఇలాంటివి పునావృతం కాకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డున పడ్డ 220 కుటుంబాలను కొత్త టెండర్ పిలిచి, పాత పద్ధతిలో 126 పోస్టులు తగ్గకుండా కార్మికులందరినీ వీధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటిగా డిమాండ్ చేయడం జరుగుతుంది . లేని ఎడల ఇదేవిధంగా కాలయాపన చేస్తూ కార్మికుల పొట్టలు కొట్టాలని చూస్తే మాత్రం సింగరేణి వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ నే కాకుండా మొత్తం కాంట్రాక్టు కార్మికులందరికీ కూడా కదిలించి మరో మహత్తర పోరాటంగా మల్చడానికి కూడా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం మేము వెనుకడుగు వేయమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం . ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొనడం జరిగింది.

# భద్రత ప్రమాణాలు పాటిస్తేనే గమ్యం చేరగలం.

- ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్.

**తిరుమలాయపాలెం,ప్రజావాణి, ఏప్రిల్ 13:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తేనే సురక్షితంగా గమ్యం చేరగలరని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్లు భవనాల శాఖ,నేషనల్ హైవే అధికారులు మరియు పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "మీ భద్రత -- మా లక్ష్యం" అనే నినాదంతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపట్టిన "ఎరైవ్ ఏ లైవ్ " కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమన్నారు. అవగాహన లోపం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని చెప్పారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్‌టేకింగ్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే



ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.సురక్షిత ప్రయాణం,సంతోషకర గమ్యం లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పి.హరీష్, ఎల్.వెంకటేశ్వర్లు, వెంకటేష్, సౌజన్య, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్‌లు బిక్షం నాయక్, మందుల వెంకన్న, గంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అంపైర్ తీరు పట్ల రోహిత్ శర్మ తీవ్ర అసహనం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. ఆదివారంతో ప్రతి జట్టు కూడా నాలుగేసి మ్యాచ్‌లను ఆడేశాయి. ఇక ఆదివారం డబుల్ హెడర్స్ జరిగింది. మధ్యాహ్నం జరిగిన పోరులో లక్నో సూపర్ జెయింట్స్‌పై గుజరాత్ టైటాన్స్ నెగ్గగా.. రాత్రి జరిగిన హై స్కోరింగ్ పోరులో ముంబై ఇండియన్స్‌పై ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. ముంబై ఇండియన్స్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి కావడం విశేషం. ఇక మ్యాచ్ సమయంలో రోహిత్ శర్మకు కోపం వచ్చింది. అది కూడా అంపైర్‌పై. తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత మ్యాచ్ ఆడుతూ గాయపడ్డాడు కూడా. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 240 పరుగులు చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ ఛేజ్‌కు దిగే సమయంలో అంపైర్లు బ్యాటర్ల బ్యాట్‌లను చెక్ చేశారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం బ్యాట్ మధ్యలో స్ట్రక్ అయ్యింది. ఆ పరికరం.. బ్యాట్ ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు ఆగకుండా వెళ్లాలి. కానీ, రోహిత్ శర్మ బ్యాట్‌ను చెక్ చేసే సమయంలో చెకింగ్ పరికరం ఇరుక్కుపోయింది. పలుమార్లు అంపైర్ బలంగా పరికరాన్ని నెట్టే ప్రయత్నం చేశాడు. అయినప్పటికీ అది వెళ్లలేదు. దాంతో అసహనానికి గురైన రోహిత్ శర్మ.. మీరు తప్పుగా పెడుతున్నారంటూ అంపైర్‌కు సూచించాడు. చివరకు డ్రెస్సింగ్ రూం నుంచి తిలక్ వర్మ వచ్చి చెకింగ్ పరికరంతో బ్యాట్‌ను చెక్ చేయగా.. అప్పుడు పరికరం ఒక ఎండ్ నుంచి మరొక ఎండ్‌కు వెళ్లి వచ్చింది. ఈ క్రమంలో తిలక్ వర్మ కూడా అంపైర్‌కు ఏదో చెబుతాడు. బహుశా ఎందుకు ఆ పరికరం ఇరుక్కుపోయిందనే దానిపై వివరణ ఇచ్చినట్లున్నాడు. అయితే దీనిపై అభిమానుల్లో భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. పక్కన ఉన్న రికెల్టన్ బ్యాట్‌ను చెక్ చేసినపుడు చెకింగ్ పరికరం సులభంగా కదిలింది కదా.. రోహిత్ బ్యాట్ విషయంలో ఎందుకు కదల్లేదంటూ కామెంట్స్ పెడుతున్నారు. రూల్స్ అందరికీ ఒకేలా ఉండాలంటున్నారు. రోహిత్ బ్యాట్ విషయంలో ఏదైతే జరిగిందో అది వేరే ప్లేయర్‌కు జరిగి ఉంటే బ్యాట్ మార్చాలని అంపైర్లు తెగేసి చెప్పేవారని కానీ, అక్కడ రోహిత్ కాబట్టి అతడు ఏమన్నా పడాల్సి వస్తుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

# కొత్త వివాదంలో చిక్కుకున్న యుజ్వేంద్ర చాహల్

టీమిండియా లెగ్ స్పిన్నర్, ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2026లో ఆడుతున్న యుజ్వేంద్ర చాహల్ ఓ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. బోల్డ్ నటిగా పేరు తెచ్చుకున్న తానియా ఛటర్జీ.. చాహల్ తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో పర్సనల్ మెసేజ్ పంపాడంటూ సంచలన ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె తన ఫోన్‌ను మీడియా ప్రతినిధులకు చూపిస్తూ.. చాహల్ తన ఫోటోకు స్పందిస్తూ .."ఆప్ క్యూట్ హో" (మీరు చాలా క్యూట్‌గా ఉన్నారు) అని మెసేజ్ చేసినట్లు పేర్కొంది. ఉల్లు, గందీ బాత్ వంటి ఓటీటీ సిరీస్‌ల ద్వారా పాపులర్ అయిన తానియా ఛటర్జీ.. ఈ విషయాన్ని కెమెరాల ముందు బయటపెట్టారు. చాహల్ పంపిన




మెసేజ్ ను తాను చాలా ఆలస్యంగా చూశానని.. అందుకే చాహల్‌కు రిప్లై ఇవ్వదని తానియా వివరించారు. ఈ సమయంలో కెమెరామెన్లు ఆమెను ఆటపట్టిస్తుండగా.. తానియా సిగ్గుపడుతూ కనిపించారు. అయితే ఈ ఆరోపణలపై యుజ్వేంద్ర చాహల్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. ఈ వార్త బయటకు రాగానే నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కొందరు యుజ్వేంద్ర చాహల్ ప్రవర్తనను తప్పుబడుతూ విమర్శలు గుప్పిస్తుంటే.. మరికొందరు మాత్రం ఇది కేవలం పబ్లిసిటీ కోసమే చేస్తున్న చౌకబారు పని అని కొట్టిపారేస్తున్నారు. ప్రస్తుతం ఏఐ కాలంలో ఇలాంటి ఫేక్ చాట్‌లు సృష్టించడం పెద్ద కష్టమేమీ కాదని.. వార్తల్లో నిలవడానికి నటి ఇలాంటి పనులు చేస్తోందని చాహల్ అభిమానులు మండిపడుతున్నారు. గతంలో ధనశ్రీ వర్మతో విడిపోయిన తర్వాత యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం తరచుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. వ్యక్తిగత జీవితంలో వివాదాలు ఉన్నప్పటికీ.. మైదానంలో యుజ్వేంద్ర చాహల్ పంజాబ్ కింగ్స్ తరఫున కీలక పాత్ర పోషిస్తున్నారు.



# టీ20లో విరాట్ కోహ్లీ రికార్డ్

విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్  లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. వాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్. ముంబై: రన్ మేషిన్ విరాట్ కోహ్లీ  2026లో రికార్డులు సృష్టిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై ముంబై వేదికగా ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్ పై వెయ్యి పరుగులు చేసిన మొదటి క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రలో నిలిచాడు. ఛాంపియన్స్ లీగ్ టీ20, ఇండియన్ ప్రీమియర్ లీగ్ రెండింటిలోనూ కలిపి ముంబై జట్టుపై కింగ్ కోహ్లీ వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడువాంఖడే మైదానంలో ఆదివారం రాత్రి జరుగుతున్న మ్యాచ్‌లో 20 పరుగులు చేయడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. ఈ విషయంలో అతను భారత బ్యాటర్లు కేఎల్ రాహుల్, శిఖర్ ధావన్‌లను అధిగమించాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ ఎక్కువ దూరంలో లేరు. విరాట్ రికార్డు మాత్రం చారిత్రాత్మకమైనది. ఎందుకంటే అతను ఒకే జట్టు తరఫున ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై ఏకంగా వెయ్యి పరుగులు పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ముంబైకి వ్యతిరేకంగా వెయ్యి పరుగులు చేయడానికి కేవలం 23 పరుగుల చేరువలో ఉన్నాడు. అయితే కోహ్లీ మాత్రం ఒకే జట్టుకు ఆడుతూ ఈ ఫీట్ నమోదు చేసిన ఏకైక క్రికెటర్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో విరాట్ కోహ్లీ 4 వేర్వేరు జట్లపై వెయ్యికి పైగా పరుగులు చేశాడు.

# కెప్టెన్సీ నాకు కొత్త కాదు: ఇషాన్ కిషన్



కెప్టెన్సీ తనకు కొత్త కాదని సన్‌రైజర్స్ హైదరాబాద్  కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. అండర్ 19 స్థాయి నుంచి తాను కెప్టెన్సీ చేస్తున్నానని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్ తుది జట్టులో రెండు మార్పులు చేసినట్లు వెల్లడించాడు. 'మా తుది జట్టులో రెండు మార్పులు చేశాం. ప్రఫుల్ హింగే జట్టులోకి వచ్చాడు. నేను చాలా కాలంగా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్నాను. గతంలో భారత అండర్-19 జట్టుతో పాటు నా రాష్ట్ర జట్టుకు కూడా కెప్టెన్‌గా వ్యవహరించాను. సారథ్యం ఆట పట్ల మరింత ఏకాగ్రతతో ఉంచడంతో పాటు పరిస్థితులపై మంచి అవగాహన ఉండేలా చేస్తుంది. కెప్టెన్సీ అనేది వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు ప్రదర్శనకే ప్రాధాన్యతనిస్తుంది. జట్టు కోసం మరిన్ని విజయాలు సాధించడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

# మహిళల టీ20 వరల్డ్ కప్ రికార్డ్ స్థాయిలో ప్రైజ్‌మనీ




మహిళల క్రికెట్ చరిత్రలో మరో అద్భుతమైన ఫైట్ జరగనుంది. కేవలం 60 రోజుల్లో ఇంగ్లాండ్, వేల్స్ వేదికలుగా ప్రారంభం కానున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (×జజ) ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈసారి టోర్నీలో పాల్గొనే జట్ల కోసం రికార్డ్ స్థాయిలో ప్రైజ్ మనీని ప్రకటించింది. మహిళల క్రీడలకు ఆదరణ పెరుగుతున్న తరుణంలో, పురుషుల క్రికెట్‌తో సమానంగా పెట్టుబడులు పెట్టాలనే ఉద్దేశంతో ఐసీసీ ఈ అడుగు వేసింది. ప్రైజ్ మనీ పెంచడమే కాకుండా, టోర్నీని మరింత విస్తృతం చేస్తూ జట్ల సంఖ్యను కూడా పెంచడం విశేషం. ఈ నిర్ణయం మహిళా క్రికెటర్ల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు కొత్త ఊపునివ్వబోతోంది. ఐసీసీ ప్రకటించిన వివరాల ప్రకారం, 2026 మహిళల టీ20 ప్రపంచకప్ మొత్తం ప్రైజ్ పూల్ విలువను 8,764,615 డాలర్లకు (సుమారు రూ. 73.4 కోట్లు) పెంచారు. ఇది 2024 ఎడిషన్‌తో పోలిస్తే 10 శాతం ఎక్కువ. గతంలో 10 దేశాలు పాల్గొన్న టోర్నీలో 7,958,077 డాలర్ల ప్రైజ్ మనీ ఉండేది. ఇప్పుడు జట్ల సంఖ్య 12కి పెరగడంతో బహుమతి మొత్తాన్ని కూడా ఐసీసీ భారీగా పెంచింది. క్రికెట్ రంగంలో మహిళా అథ్లెట్ల ప్రభావం పెరుగుతోందని, అందుకే పెట్టుబడులను కూడా అదే స్థాయిలో పెంచుతున్నామని ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ మెగా టోర్నీలో ట్రోఫీని ముద్దాడే జట్టుకు భారీ నగదు బహుమతి దక్కనుంది. విజేతగా నిలిచిన టీమ్ 2,340,000 డాలర్ల (సుమారు రూ. 19.5 కోట్లు) ప్రైజ్ మనీని సొంతం చేసుకుంటుంది. అలాగే రన్నరప్‌గా నిలిచిన జట్టుకు 1,170,000 డాలర్లు (సుమారు రూ. 9.7 కోట్లు) అందజేస్తారు. సెమీఫైనల్‌లో ఓడిపోయిన రెండు జట్లకు చెరో 675,000 డాలర్లు (సుమారు రూ. 5.6 కోట్లు) దక్కుతాయి. ప్రతి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ గెలిస్తే అదనంగా 31,154 డాలర్లు (సుమారు రూ. 26 లక్షలు) ఇస్తారు. టోర్నీలో పాల్గొనే ప్రతి జట్టుకు కనీసం రూ. 2 కోట్ల ప్రైజ్ మనీని ఐసీసీ గ్యారెంటీ ఇచ్చింది. ఐసీసీ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు మహిళా క్రికెట్ ఎదుగుదలకు ఎంతో అవసరం. ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా మరికొంత మంది యువతులకు ఈ క్రీడ వైపు వచ్చేలా ప్రోత్సహించవచ్చు. మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో మొదటిసారిగా 12 జట్లు తలపడబోతున్నాయి. గతంలో కేవలం 10 జట్లు మాత్రమే మెగా టోర్నీలో పోటీ పడేవి. జట్ల సంఖ్య పెరగడం వల్ల టోర్నీ మరింత రసవత్తరంగా మారనుంది. ఆతిథ్య దేశం ఇంగ్లాండ్‌తో పాటు శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా అలాగే వెస్టిండీస్ జట్లు ఈ పోరులో నిలవనున్నాయి. మొత్తం 24 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో 7 వేదికల్లో 33 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఇది మహిళల క్రికెట్‌ను మరింత గ్లోబల్ స్పోర్ట్‌గా మార్చడానికి దోహదపడుతుందని ఐసీసీ భావిస్తోంది. వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటనతో పాటే ఐసీసీ ట్రోఫీ టూర్ కూడా వైభవంగా మొదలైంది.


# ఐపీఎల్ నుంచి రోహిత్ శర్మ ఔట్.. !

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై టీం కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలిచి, 3 మ్యాచ్ లు ఓడిపోయింది. ఈక్రమంలో ముంబై జట్టుకు మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హాంస్ట్రింగ్) కావడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 పరుగులు చేసిన రోహిత్, క్రీజులో ఉన్నంతసేపు అసౌకర్యంగా కనిపించాడు. ముంబైలోని విపరీతమైన ఉక్కపోతకు తోడు గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన అనంతరం ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ, రోహిత్ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని పేర్కొన్నాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. అయితే, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. సోమవారం నాడు ఆయనకు స్కానింగ్ పరీక్షలు జరుగుతాయని, ఆ ఫలితాల ఆధారంగానే తదుపరి మ్యాచ్‌లలో ఆయన భాగస్వామ్యంపై స్పష్టత వస్తుందని సమాచారం. పంజాబ్‌తో మ్యాచ్‌కు దూరం కానున్నారా: ముంబై ఇండియన్స్ తమ తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, జట్టు యాజమాన్యం రోహిత్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోవాలని అనుకోవడం లేదు.

# హార్దిక్ పాండ్యకు లక్షల్లో జరిమానా..



వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన పోరులో ముంబై ఇండియన్స్ జట్టు అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ప్రస్తుత సీజన్‌లో 20వ మ్యాచ్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడిన ముంబై, 22 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. గతేడాది విజేతగా నిలిచిన బెంగళూరు జట్టు అద్భుత ప్రదర్శనతో ఈ సీజన్‌లో తన మూడవ విజయాన్ని నమోదు చేయగా, ముంబైకి ఇది వరుసగా మూడవ పరాజయం. సొంత మైదానంలో ఎదురైన ఈ ఓటమి జట్టు ప్రతిష్టను మసకబార్చింది. ఈ ఘోర పరాజయం తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మరో చేదు వార్త అందింది. నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయడంలో విఫలమైనందుకు (స్లో ఓవర్ రేట్) భారత క్రికెట్ నియంత్రణ మండలి అతనిపై కఠిన చర్యలు తీసుకుంది. ఐపీఎల్ క్రమశిక్షణ నియమావళి ప్రకారం, ఒక మ్యాచ్‌లో ఓవర్ల వేగాన్ని పాటించకపోతే జట్టు కెప్టెనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు హార్దిక్ పాండ్యాకు 12 లక్షల రూపాయల జరిమానా విధిస్తున్నట్లు నిర్వాహకులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. కేవలం ఓటమి మాత్రమే కాకుండా, హార్దిక్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా విమర్శలకు దారితీశాయి. అనుభవజ్ఞుడైన బౌలర్ శార్దూల్ ఠాకూర్‌ను పది ఓవర్ల తర్వాత రంగంలోకి దించడంపై క్రీడా విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. శార్దూల్ తన మొదటి ఓవర్‌లోనే వికెట్ తీసి సత్తా చాటినప్పటికీ, అతనికి ఆలస్యంగా బౌలింగ్ ఇవ్వడం వల్ల ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధించే అవకాశం లభించింది. సోషల్ మీడియాలో సైతం అభిమానులు హార్దిక్ కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ నిబంధనల ప్రకారం, పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల్లో 20 ఓవర్లను ఒక నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి. ఒకవేళ నిర్ణీత సమయం దాటినప్పటికీ ఓవర్లు పూర్తి కాకపోతే, అది క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా పరిగణిస్తారు. ఆదివారం నాటి మ్యాచ్ ముగియడానికి సాధారణం కంటే ఎక్కువ సమయం పట్టడంతో ప్రేక్షకులు కూడా ఇబ్బంది పడ్డారు. అందుకే తొలి తప్పుగా పరిగణిస్తూ హార్దిక్‌కు ఈ జరిమానా విధించారు.



## సింగిల్‌గా ఉండటమే ఇష్టం..

### తన రిలేషన్‌షిప్‌పై స్పందించిన రామ్ పోతినేని

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్లలో ఒకరైన రామ్ పోతినేని తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సింగిల్‌గా ఉండటమే తనకు ఇష్టమని స్పష్టం చేశారు. తన ఈ సింగిల్ స్టేటస్ అనేది కావాలని తీసుకున్న నిర్ణయం కాదని, అది తన వ్యక్తిత్వంలో భాగమని తెలిపారు. చిన్నప్పటి నుంచి ఒంటరిగా ఉండటానికి అలవాటు పడ్డానని రామ్ తెలిపారు. ఖాళీ సమయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తానని, ఆ ఏకాంతం తనకు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని వివరించారు. స్నేహితులతో గడపడం ఇష్టమే అయినా, తన కోసం తాను సమయం కేటాయించుకోవడంలోనే ఎక్కువ ఆనందం ఉంటుందన్నారు. అయితే, తన జీవితంలోకి ఎవరైనా వస్తే వారితో సమయం గడపడానికి సిద్ధమేనని, ఒకవేళ ఎవరూ రాకపోయినా ఒంటరిగా మరింత సంతోషంగా ఉంటానని రామ్ పేర్కొన్నారు. సినిమా రంగంలో ఎప్పుడూ వందలాది మందితో కలిసి పనిచేయాల్సి ఉంటుందని, అంతమంది మధ్యలో కూడా తనకంటూ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించుకున్నానని అన్నారు. ముఖ్యంగా లాక్‌డౌన్ సమయంలో దాదాపు ఏడాదిన్నర పాటు ఒంటరిగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.



## మజిల్స్ ఫొటోతో ఫ్యాన్స్‌కు ట్రీట్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా కోసం పూర్తిగా సిద్ధమవుతున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో చేయనున్న భారీ యాక్షన్ చిత్రం కోసం ఆయన కఠోరంగా కసరత్తులు చేస్తున్నారు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోను పంచుకున్నారు. కెమెరాకు వీపు చూపిస్తూ, కండలు తిరిగిన తన శరీరాన్ని ప్రదర్శిస్తున్న ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫొటోకు "కొన్నది కాదు.. కష్టపడి సంపాదించింది" అని ఎన్టీఆర్ క్యాప్షన్ జోడించారు. దీంతో ప్రశాంత్ నీల్ సినిమాలో ఆయన పాత్ర ఏ స్థాయిలో ఉండబోతుందోనన్న అంచనాలు మరింత పెరిగాయి. 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్, మలయాళ నటుడు బిజూ మీనన్ కూడా నటించనున్నారని సమాచారం. 1969 కాలంలో భారత్, చైనా, భూటాన్ సరిహద్దుల్లో జరిగే ఎమోషనల్ యాక్షన్ కథాంశంతో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రం కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది.

## 'భరతవర్ష: సాగా ఆఫ్ శూల'...

### గోపీచంద్ కొత్త చిత్రానికి పవర్ ఫుల్ టైటిల్

మాస్ హీరో గోపీచంద్ తన 33వ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు 'భరతవర్ష : సాగా ఆఫ్ శూల' అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, సోమవారం టైటిల్ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఇందులో గోపీచంద్ మునుపెన్నడూ కనిపించని రీతిలో వారియర్ అవతారంలో ఆకట్టుకున్నారు. భీకర యుద్ధ సన్నివేశాలతో ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం 7వ శతాబ్దం నాటి అవిభక్త భారతదేశంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. చారిత్రక అంశాలకు పౌరాణిక నేపథ్యాన్ని జోడించి దర్శకుడు సంకల్ప్ రెడ్డి దీన్ని రూపొందిస్తున్నారు. గ్లింప్స్‌లో కనిపించిన గ్రాండ్ విజువల్స్, ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం సినిమా స్థాయిని తెలియజేస్తున్నాయి. గోపీచంద్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.
ఈ సినిమాలో గోపీచంద్‌కు జోడీగా రీతూ వర్మ నటిస్తోంది. గత కొంతకాలంగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న గోపీచంద్‌కు ఈ భారీ హిస్టారికల్ యాక్షన్ చిత్రం కమ్‌బ్యాక్ ఇస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.



## మృణాల్.. నువ్వు తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడాలి: అల్లు అరవింద్


అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన లవ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్'. ఇటీవల విడుదలైన ఈ చిత్రానికి తొలిరోజు మిశ్రమ స్పందన లభించినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు నాగ్ అశ్విన్, నందిని రెడ్డి, బన్నీ వాసు, స్వప్న దత్‌తో పాటు అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, ముఖ్యంగా హీరోయిన్ మృణాల్‌ను ఉద్దేశించి అన్న మాటలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వేడుకలో అల్లు అరవింద్ మాట్లాడుతూ చిత్ర బృందాన్ని అభినందించారు. హీరో అడివి శేష్‌పై ప్రశంసలు కురిపిస్తూ, "శేష్ నిజంగానే ఒక డెకాయిట్ లాంటి వాడు. ఎందుకంటే మంచి కథలను వెతికి పట్టుకుని, వాటితో ప్రేక్షకుల మనసులను దోచేస్తున్నాడు" అని సరదాగా వ్యాఖ్యానించారు. క్రైమ్ కథకు ప్రేమను జోడించి దర్శకుడు షానిల్ డియో సినిమాను అద్భుతంగా తీశారని, తాను చూసిన ఉత్తమ చిత్రాల్లో ఇదొకటిగా నిలుస్తుందని అన్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ కష్టాన్ని, ఎడిటర్ పవన్ కల్యాణ్ పనితనాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఇక, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ నటన గురించి మాట్లాడుతూ... "'సీతారామం'లో సీతగా ఎంతగానో ఆకట్టుకుంది. అయితే 'డెకాయిట్'లో సరస్వతి పాత్రలో అంతకంటే పరిణతి చెందిన నటన కనబరిచింది. భావోద్వేగాలను అద్భుతంగా పలికించింది" అని ప్రశంసించారు. అనంతరం ఆమె వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నువ్వు తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడాలి" అని ఆమెను ఆశీర్వదించారు. గతంలో లావణ్య త్రిపాఠికి కూడా ఇలాగే చెప్పానని, ఆ తర్వాత ఆమె వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకుని తమ ఇంటి కోడలైందని అల్లు అరవింద్ గుర్తుచేశారు. ఆయన మాటలకు మృణాల్ ఠాకూర్ సిగ్గుతో ముసిముసిగా నవ్వడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ వ్యాఖ్యలతో కూడిన వీడియో క్లిప్పులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "అరవింద్ గారి ఆశీర్వాదం ఫలించి లావణ్య మెగా కోడలైంది.. ఇప్పుడు మృణాల్ కూడా తెలుగింటి కోడలు అవుతుందా?" అంటూ నెటిజన్లు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.



## కొత్త లుక్‌లో రామ్ చరణ్...

### 'ఎస్క్వైర్' కవర్‌పై పవర్‌ఫుల్‌గా గ్లోబల్ స్టార్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రఖ్యాత 'ఎస్క్వైర్ ఇండియా' మ్యాగజైన్ లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా మ్యాగజైన్, రామ్ చరణ్‌ను "ప్రస్తుత తరాన్ని ప్రభావితం చేస్తున్న గ్లోబల్ ఫోర్స్" అని, "భారతీయ సినిమాకు ఒక ముఖ్యమైన ముఖచిత్రంగా నిలిచారు" అని అభివర్ణించింది. "రామ్ చరణ్ సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేస్తూ, ఆయన్ను మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో మా కవర్‌పై ఆవిష్కరిస్తున్నాం" అని ఎస్క్వైర్ ఇండియా తన కథనంలో పేర్కొంది. ఈ ఫోటోషూట్‌ను ప్రత్యేకంగా హాంకాంగ్‌లో నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ నుంచి స్వల్ప విరామం తీసుకుని ఆయన హాంకాంగ్‌లో జరిగిన ఈ ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. విశేషమేమిటంటే, 'పెద్ది' సినిమా కోసం మెయింటైన్ చేస్తున్న హెయిర్‌స్టైల్‌తోనే ఆయన ఈ షూట్‌లో కనిపించారు. దీంతో ఆయన లుక్‌పై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.




## 'జన నాయగన్' లీక్ కేసు.. ఆరుగురి అరెస్ట్

ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ నటించిన 'జన నాయగన్' సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాల లీకేజీ కేసులో కీలక పురోగతి లభించింది. ఈ కేసులో ఆరుగురు వ్యక్తులను తమిళనాడు సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రెండు రోజుల క్రితమే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.
రూ.500 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలు లీక్ కావడంపై నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పైరసీ వెనుక 21 మంది హస్తం ఉందని ఆరోపిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆదివారం ఆరుగురు



నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ లీక్ నిర్మాణ సంస్థ నుంచే జరిగిందా లేక బయటి నుంచి హ్యాకింగ్ ద్వారా జరిగిందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.
'జన నాయగన్' చిత్రం విడుదలకు ముందే సెన్సార్ వివాదాల్లో చిక్కుకుంది. ఇందులో రాజకీయంగా సున్నితమైన అంశాలు, వివాదాస్పద సన్నివేశాలు ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) పలు అభ్యంతరాలు లేవనెత్తడంతో సినిమా విడుదల నిలిచిపోయింది. ఈ నేపథ్యంలోనే సినిమా లీక్ కావడం నిర్మాతలకు మరింత నష్టాన్ని మిగిల్చింది. ప్రస్తుతం ఈ లీక్ వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో, పైరసీ లింకులను వెంటనే తొలగించాలని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించారు.


Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com